


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 209, పేజీలు - 08

సోమవారం, జనవరి 12, 2026 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD






## సంక్రాంతి ఎఫెక్ట్..

### కొండెక్కిన నాటు కోడి ధర

### - నాటు కోడి కేజీ ధర రూ.2,500

**తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ వేళ నాటుకోడి ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. పండుగ రోజుల్లో నాటుకోడి మాంసం వండుకోవడం సంప్రదాయంగా వస్తుండటంతో వీటికి భారీ గిరాకీ ఏర్పడింది. ఏపీకి ఆనుకొని ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలతో పాటు ఏపీలోని గోదావరి జిల్లాల్లో నాటుకోడి ధర రికార్డు స్థాయిలో రూ. 2 వేల నుండి రూ. 2,500 వరకు పలుకుతున్నాయి. మటన్ ధర రూ. 800 ఉండగా.. నాటుకోడి ధర దాన్ని మించిపోవడం గమనార్హం. ఉత్పత్తి తగ్గడం, పెంపకం చేసే రైతుల సంఖ్య పరిమితంగా ఉండటమే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం.**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సంక్రాంతి పండుగ తెలుగు వారందరూ అత్యంత ఇష్టంగా జరుపుకునే పెద్ద పండుగ. అటువంటి సంక్రాంతి పండుగ సమీపిస్తుండగా, తెలుగు రాష్ట్రాల్లో మాంసం ధరలు ఒక్కసారిగా కొండెక్కి కూర్చున్నాయి. సంక్రాంతి పండుగకు దూరప్రాంతాలలో ఉపాధి కోసం, ఉద్యోగాల కోసం వెళ్లిన వాళ్లంతా సొంత ఊర్లకు చేరుకోవడంతో చిన్న పిల్లలకు రకరకాల పిండివంటలతో పాటు నాన్వెజ్ వంటకాలను రుచి చూపిస్తుంటారు పెద్దలు.

#### ఆకాశాన్నంటిన నాటుకోడి ధరలు

ఈ క్రమంలోనే సంక్రాంతికి మాంసం వినియోగం ఎక్కువగా ఉంటుందని, డిమాండ్ ఎక్కువగా ఉంటున్న నేపథ్యంలో మాంసం ధరలు కొండెక్కి కూర్చున్నాయి. ముఖ్యంగా

2లో..

## కేరళలో విజయం మాదే

### - అమిత్ షా కీలక వ్యాఖ్యలు



**తిరువనంతపురం (ప్రశ్న న్యూస్)** కేరళలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీపేజీ) నేతృత్వంలోని ఎన్డీయే కూటమి గణనీయమైన స్థానాల్లో విజయం సాధించింది. ఈ క్రమంలో ఆదివారం తిరువనంతపురంలో కొత్తగా ఎన్నికైన స్థానిక సంస్థల ప్రతినిధులను కేంద్ర హోం మంత్రి అమిత్ షా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన కొత్తగా ఎన్నికైన వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ క్రమంలో కేరళలో కమలం గుర్తుపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే బీజేపీ అంతిమ లక్ష్యం అని చెప్పారు. కాగా, బీజేపీ భవిష్యత్ ప్రణాళికలకు తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల విజయం ఒక మెట్టు లాంటిదని అభివర్ణించారు అమిత్ షా. "ఈ విజయం మా లక్ష్యం కాదు. మా లక్ష్యాన్ని సాధించే దిశగా ఇదొక మెట్టు మాత్రమే. కేరళలో కమలం గుర్తుపై ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి బీజేపీ ముఖ్యమంత్రిని

2లో..

## మీ పార్టీకి బురఖా ధరించిన మహిళను అధ్యక్షురాలిని చేయండి

### - ఒవైసీకి కౌంటర్ ఇచ్చిన బండి సంజయ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భవిష్యత్తులో హిజాబ్ ధరించిన మహిళ భారత ప్రధాని అవుతారంటూ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. హిజాబ్ ధరించిన మహిళ ప్రధాని కావడం గురించి కలలు కనే ముందు, బురఖా ధరించిన మహిళను మీ పార్టీకి అధ్యక్షురాలిగా


2లో..

## ఏపీ ప్రభుత్వం సరికొత్త నిర్ణయం

### - దేశంలోనే తొలిసారి నీటి బడ్జెట్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణంగా అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెడుతుంటాయి. గతంలో రైల్వేకి ప్రత్యేక బడ్జెట్ ఉండేది. ఇప్పుడు దాన్ని కూడా ఆర్థిక బడ్జెట్‌లో కలిపేశారు. ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్ మాత్రం మరో రంగానికి ప్రత్యేకంగా బడ్జెట్ ప్రవేశపెట్టే ఆలోచన చేస్తుంది. ఇకపై ప్రతి ఏటా నీటి బడ్జెట్ పెట్టాలని నిర్ణయించుకుంది. రాష్ట్రం ప్రభుత్వం తొలిసారి నీటి నిర్వహణకు గాను నీటి బడ్జెట్‌ను రూపొందించనుంది. 2026–27 నీటి సంవత్సరానికి గాను, జలవనరుల శాఖ ఈ బడ్జెట్‌ను సిద్ధం చేసింది. ఈ బడ్జెట్ ప్రకారం 2026–27 నీటి సంవత్సరానికి (జూన్ 1 నుంచి మే 31 వరకు) రాష్ట్రానికి 1,565 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని అంచనా వేయగా, ఏడాది పాటు రాష్ట్రానికి పలు రంగాలకు సంబంధించి 1,490 టీఎంసీలు వినియోగిస్తారని తేల్చారు. దీంతో 75 టీఎంసీల నీటి మిగులు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ నీటి బడ్జెట్ ద్వారా రాష్ట్రంలో నీటి వనరుల వినియోగాన్ని సమర్థవంతంగా

2లో..



## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభవార్త



### ప్రతీవారం బిల్లులు మంజూరు చేస్తామన్న భట్టి

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేదల సొంతింటి కల నిజం చేయడం కోసం ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి ప్రజలు ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వారి సొంతింటి కోరిక తీరుస్తుంది. ఈ క్రమంలోనే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు పైన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక విషయాలను తెలిపారు. రామగుండం పర్యటనలో భాగంగా మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖలతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భట్టి

2లో..

## సచివాలయంలో సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా

### సినిమాటోగ్రఫీ మంత్రిని చూస్తే జాలేస్తోంది



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరిస్థితి చూస్తుంటే జాలేస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అసలు ప్రభుత్వం ఉందా, ఉంటే ఎవరి నియంత్రణలో ఉందనే అనుమానాలు కలుగుతున్నాయని ఆయన అన్నారు. ఒక శాఖకు మంత్రిగా ఉన్న వ్యక్తికి తెలియకుండానే ఆ శాఖలో కీలక నిర్ణయాలు జరిగిపోవడం, జీవోలు విడుదల కావడం దారుణమని విమర్శించారు. సినిమా టికెట్ల రేట్ల

2లో..

## పవన్ కల్యాణ్ అరుదైన ఘనత

### - 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' టైటిల్




**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అరుదైన ఘనత సాధించారు. జపనీస్ మార్షల్ ఆర్ట్స్‌లో 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొంది అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని దక్కించుకున్నారు. 3 దశాబ్దాలకు పైగా పవన్ సాగించిన సాధన, పరిశోధన, మార్షల్ ఆర్ట్స్ పట్ల ఆయనకున్న ఇష్టం, అంకిత భావానికి నిదర్శనంగా ఈ అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది.

#### మార్షల్ ఆర్ట్స్ ప్రయాణంలో

సినిమాల్లోకి రాక ముందే మార్షల్ ఆర్ట్స్‌లో పవన్ విశేష ప్రావీణ్యం సంపాదించారు. సినిమాల్లో స్టంట్స్ దగ్గర నుంచీ యుద్ధ కళలు, యాక్షన్ సీక్వెన్స్ ఆయనే స్వయంగా చేసేవారు. కరాటే, ఇతర యుద్ధ కళల పట్ల ఎక్కువ ఆసక్తి కలిగిన పవన్ చెన్నైలో ఉన్న సమయంలో కఠినమైన శిక్షణతో పాటు నిరంతర సాధన చేశారు.

2లో..

## అదనపు ఎమ్మార్వోలను నియమిస్తాం

### - మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని ప్రధాన పట్టణాల్లో పరిపాలనను మరింత చేరువ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జనాభా ఎక్కువగా ఉన్న పట్టణ ప్రాంతాల్లో ఇకపై అదనపు తహశీల్దార్లను (ఎమ్మార్వో) నియమించనున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. పెద్దపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఒకటిన్నర లక్షల నుండి రెండు లక్షల జనాభా ఉన్న పట్టణాలు అనేకం ఉన్నాయి. ఇంత భారీ జనాభాకు కేవలం ఒక్కరే తహశీల్దార్ ఉండటం వల్ల రెవెన్యూ సేవల్లో జాప్యం జరుగుతోందని ప్రభుత్వం గుర్తించింది. భూముల సర్వేలు, ధరణి సమస్యలు, కుల ధ్రువీకరణ పత్రాలు, ఇతర ప్రభుత్వ పథకాల అమలులో జాప్యం జరగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రతిపాదనను త్వరలోనే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదించనున్నారు. తద్వారా పట్టణాల్లో పనుల భారం తగ్గి, సామాన్యులకు త్వరగా సేవలు అందుతాయి.

2లో..

## అవసరమైతే 144 సెక్షన్ విధించండి

### - కోడి పందాలపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు




అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి పండుగ వేళ కోడి పందాల నిర్వహణకు బరులను సిద్ధం చేసుకుంటున్న సంగతి తెలిసిందే. అయితే కోడి పందాలకు సంబంధించి ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కోడి పందాలు, సంబంధిత బెట్టింగ్ కార్యకలాపాలను నిషేధించే చట్టాలను కఠినంగా

2లో..

## రాజకీయాల్లోకి నా బిడ్డల్ని రానివ్వను

### - వెంకయ్య నాయుడు సంచలన ప్రకటన



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మన జీవితం సుస్థిరంగా ఉండాలంటే ప్రకృతితో సమన్వయంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు అభిప్రాయపడ్డారు. భారతీయ పండుగలు ప్రకృతి చక్రంతో విడదీయరాని బంధంతో ముడిపడి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ లోని ముచ్చింతల్‌లో స్వర్ణభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాజకీయ వారసత్వంపై కీలక కామెంట్స్ చేశారు. పంటలు ఇంటికి చేరే సమయంలో

2లో..

## లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలుపు గాలివాటమే

- అసలు రాజకీయ పోరు బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యేనని ఉద్ఘాటన
- కాంగ్రెస్ 24 నెలల పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు
- మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తమకే పట్టం కడతారని ధీమా



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గపు పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ ఏనాటికీ ప్రత్యామ్నాయం కాబోదని అన్నారు. కేటీఆర్ ఆదివారం రోజున అదిలాబాద్, మెదక్ జిల్లా బీఆర్ఎస్ నేతలతో మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్

2లో..

# సంక్రాంతి ఎఫెక్ట్..

సంక్రాంతి పండుగకు నాటుకోడి మాంసానికి భారీ డిమాండ్ ఏర్పడింది. పండుగ సంప్రదాయంగా నాటుకోడి వండుకోవడం చాలా కాలంగా వస్తున్న కారణంగా, దీని ధరలు ఆకాశాన్నంటాయి.

### సామాన్యులకు భారంగా నాటు కోళ్ళ ధరలు

ఈ ఏడాది ముఖ్యంగా నాటుకోడి ఉత్పత్తి తక్కువ కావడం, పెంపకం దారులు కూడా నాటు కోళ్లను తక్కువగా పెంచడంతో నాటు కోళ్ల ధరలు సామాన్యులకు భారంగా మారాయి. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, ఉమ్మడి గోదావరి జిల్లాలలో నాటు కోళ్ల రికార్డు ధరలు నమోదయ్యాయి. త్వరలో తెలంగాణలో మేడారం సమ్మక్క సారలమ్మ జాతర జరగనున్న నేపథ్యంలో కూడా నాటు కోళ్ల ధరలు కొండెక్కి కూర్చున్నాయి.

### 2000 రూపాయల నుండి 2500 రూపాయల వరకు ధర

ప్రస్తుతం పందెం పుంజులు, మేలు రకం నాటు కోళ్ల ధర 2000 రూపాయల నుండి 2500 రూపాయల వరకు ధర పలుకుతోంది. ఒకపక్క పందెం కోళ్ళు లక్షల రూపాయల ధరలతో కొనుగోలు చేసి పందానికి దించుతున్నారు. మరోవైపు నాటు కోళ్ల గిరాకీ ఎక్కువగా ఉండటంతో ధరను అమాంతం పెంచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ పండుగకు నాటు కోళ్ల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి అని చెప్పొచ్చు.

### పెరిగిన బాయిలర్ కోడి, మటన్ ధరలు

హైదరాబాద్ వంటి నగరాలలో ప్రస్తుతం వెయ్యి రూపాయల వరకు నాటుకోడి కిలో ధర ఉంది. ఇక మరోవైపు బ్రాయిలర్ కోళ్ల ధరలు కూడా కొద్దిగా పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో మటన్ ధర కూడా 900 రూపాయల వరకు పలుకుతోంది.ఏది ఏమైనా సంక్రాంతి పండుగ పేద, మధ్యతరగతి ప్రజలకు షాక్ ఇస్తుంది.

# కేరళలో విజయం మాదే

తీసుకురావడమే మా అంతిమ లక్ష్యం. కేరళను సంపూర్ణంగా అభివృద్ధి చేయడం దేశ వ్యతిరేక శక్తుల నుంచి కేరళను రక్షించడం శతాబ్దాలుగా కేరళలో ఉన్న విశ్వాసాన్ని కాపాడటమే మా లక్ష్యం" అని షా అన్నారు.(కాగా, స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ చారిత్రాత్మక విజయం సాధించింది. దీంతో అధికారంలో ఉన్న సీపీఐ(ఎం) నేతృత్వంలోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్)కు పెద్ద ఎదురుదెబ్బగా పరిణమించింది. ఎందుకంటే ఇది తిరువనంతపురం కార్పొరేషన్‌లో ఆ కూటమి 45 ఏళ్ల పాలనకు ముగింపు పలికింది. ఈ క్రమంలో ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టులు కనుమరుగవుతున్నారని దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రాభవం కోల్పోతోందని అమిత్ షా ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్, కమ్యూనిస్టుల ఎల్డీఎఫ్ మధ్య ఉన్న 'మ్యాచ్ ఫిక్సింగ్ణ కారణంగానే కేరళలో అభివృద్ధి మందగించిందని అమిత్ షాక్ ఎద్దేవా చేశారు. ప్రజలకు స్పష్టమైన విజన్ వినయంతో సేవ చేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు అమిత్ షా దిశానిర్దేశం చేశారు. "2047 నాటికి ప్రధాని మోదీ కలలు కంటున్న 'వికసిత్ భారత్ణ సాధనలో కేరళ అభివృద్ధి అత్యంత కీలకం. అది కేవలం ఎన్డీయేతోనే సాధ్యం అవుతుంది. రాష్ట్ర భద్రతను, శతాబ్దాలుగా వస్తున్న ప్రజల విశ్వాసాలను కాపాడే సత్తా ఎన్డీయేకే ఉంది" అని అమిత్ షా అన్నారు. కాగా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డులకు గాను ఎన్డీయే ఏకంగా 50 వార్డులను కైవసం చేసుకుని అతిపెద్ద కూటమిగా అవతరించింది. అధికార ఎల్‌డీఎఫ్‌ను 29 స్థానాలకే కట్టడి చేసింది. మెజారిటీకి ఒక స్థానం తక్కువ వచ్చినా మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుంది.

# మీ పార్టీకి బురఖా ధరించిన మహిళను అధ్యక్షురాలిని చేయండి

నియమించే ధైర్యం చూపాలని ఆయన ఒవైసీకి సవాల్ విసిరారు. ఆదివారం నాడు 'ఎక్స్ణ వేదికగా బండి సంజయ్ ఈ మేరకు స్పందించారు. "ఎంఐఎం పార్టీ ఇప్పటివరకు ఎంతమంది ముస్లిం మహిళలకు ఎమ్మెల్యే లేదా ఎంపీ టికెట్లు ఇచ్చింది? పార్టీలో కీలక నిర్ణయాలు తీసుకునే పదవుల్లో ఎంతమంది మహిళలు ఉన్నారు?" అని ఆయన ప్రశ్నించారు. కేవలం నినాదాలతో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించినట్టు కాదని విమర్శించారు. 2018 ఎన్నికల్లో పాతబస్తీలో అక్బరుద్దీన్ ఒవైసీపై బీజేపీ తరఫున షాజాదీ సయ్యద్‌ను నిలబెట్టామని, అప్పుడు ఆమెను బెదిరించి ఓడించారని ఆరోపించారు. ప్రస్తుతం ఆమె జాతీయ మైనారిటీ కమిషన్‌లో సేవలందిస్తున్నారని గుర్తుచేశారు. సాధికారత గురించి మాట్లాడే ఒవైసీ, పార్టీలోనూ, ఇంట్లోనూ మహిళలపై ఆంక్షలు విధిస్తారని సంజయ్ విమర్శించారు. ట్రిపుల్ తలాక్ రద్దు, మహిళల పేరిట సంక్షేమ పథకాలు, గ్యాస్ కనెక్షన్లు, గృహాలు వంటి సంస్కరణలతో ముస్లిం మహిళలకు నిజమైన సాధికారతను అందించింది బీజేపీ ప్రభుత్వమేనని బండి సంజయ్ పేర్కొన్నారు. చాలామంది ముస్లిం మహిళలు ప్రధాని మోదీని తమ సోదరుడిగా భావిస్తున్నారని తెలిపారు. భారత రాజ్యాంగం అన్ని వర్గాల వారికి సమాన హోదా కల్పించిందని, అందుకే పాకిస్థాన్‌లా కాకుండా ఇక్కడ హిజాబ్ ధరించిన మహిళ కూడా ప్రధాని కాగలరని అసదుద్దీన్ ఒవైసీ ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

# ఏపీ ప్రభుత్వం సరికొత్త నిర్ణయం

నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. సాధారణంగా నీటి లభ్యతను లెక్కించడానికి గత సంవత్సరాల నీటి సరఫరా తీరును ఆధారంగా చేసుకుంటారు. జిల్లాల్లో నీటి అభివృద్ధి మండలి సమావేశాల్లో, తుంగభద్ర వంటి బోర్డుల్లో ముందుగానే నీటి అంచనాలను లెక్కిస్తారు. వాతావరణ అంచనాలను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఈ పద్ధతిలో లెక్కించినప్పుడు, రాష్ట్రంలోని నదుల ద్వారా వచ్చే నీటి సంవత్సరంలో రాష్ట్రానికి 1,565 టీఎంసీల నీటి లభ్యత ఉంటుందని అంచనా వేశారు. ప్రస్తుత నీటి సంవత్సరంలో, జూన్ నాటికి 133 టీఎంసీల నీరు వినియోగానికి అందుబాటులో ఉంటుందని అంచనా. జనవరి 1, 2026 నాటికి 504 టీఎంసీల నీరు అందుబాటులో ఉంది. ఇందులో భారీ నీటిపారుదల ప్రాజెక్టుల్లో 475 టీఎంసీలు, మధ్య తరహా ప్రాజెక్టుల్లో 29 టీఎంసీలు ఉన్నాయి. రాష్ట్రంలోని అన్ని జలాశయాల మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 1,106 టీఎంసీలు. అయితే, వినియోగించుకోవడానికి వీలుగా 846 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. మిగిలిన నీరు డెడ్‌స్టోరేజి కిందకు వస్తుంది. ఈ సంవత్సరం మే నెలాఖరు వరకు రాష్ట్రంలో 412 టీఎంసీల నీటి అవసరాలు ఉంటాయని అధికారులు తేల్చారు. ఇందులో తాగునీటికి 77 టీఎంసీలు, రబీ సాగుకు 318 టీఎంసీలు, పరిశ్రమలకు 17 టీఎంసీలు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. ఈ అవసరాలన్నింటికి కేటాయించిన తర్వాత.. నీటి సంవత్సరం ప్రారంభం నాటికి 133 టీఎంసీల నీరు వినియోగానికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. పులిచింతలలో ఉన్న 41 టీఎంసీలను కూడా ఈ లెక్కల్లో చేర్చారు. దీనివల్ల వచ్చే ఖరీఫ్ సీజన్‌ను ముందుగానే ప్రారంభించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. గత ఐదేళ్లుగా చూసుకుంటే రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల నుంచి సగటున 2,308 టీఎంసీల నీటి లభ్యత ఉంది. ఈ మొత్తంలో భారీ జలాశయాల నుంచి 1,815 టీఎంసీలు, మధ్య తరహా ప్రాజెక్టుల నుంచి 493 టీఎంసీల నీటి లభ్యత ఉంది. దీని ప్రకారం చూస్తే రాబోయే నీటి సంవత్సరంలో 1,565 టీఎంసీల లభ్యత ఉంటుందని జలవనరుల శాఖ అంచనా వేసింది. అవసరాలకు సరిపడా నీరు అందుబాటులో ఉండటమే కాకుండా, మిగులు కూడా ఉంటుందని వారి అంచనా. ఈ లెక్కలకు మరిన్ని తుది మెరుగులు దిద్దుతున్నారు.

# లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలుపు గాలివాటమే

మాట్లాడుతూ 24 నెలల కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలనకు, గత పది సంవత్సరాలలో జరిగిన అద్భుతమైన అభివృద్ధికి మధ్య ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని అన్నారు. ఖచ్చితంగా మరోసారి బీఆర్ఎస్ వైపు నిలిచేందుకు ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో రెండేళ్ల కింద జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయం గాలివాటమే అని కేటీఆర్ విమర్శించారు. ఆనాడు దేశంలోని రాజకీయ పరిస్థితులు కేవలం ద్విధ్రువంగా మారడం వలన, ఎన్నడూ లేని ఒక విభిన్నమైన పరిస్థితి ఏర్పడడం వలన బీజేపీ గెలిచిందని చెప్పుకొచ్చారు. గతంలో కానీ, భవిష్యత్తులో కానీ బీజేపీకి తెలంగాణలో క్షేత్రస్థాయి బలం లేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ నేత ఘోరమైన ఓటమి పాలయ్యారని, పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం గాలివాటంగా గెలిచారని అన్నారు.

బీజేపీ రానున్న మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం కాబోదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అరాచకాలపైన, అవినీతిపైన, అక్రమాలపైన 24 నెలలుగా తెలంగాణ ప్రజల పక్షాన కొట్లాడుతున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో చేసిన అధికార దుర్వినియోగం, చెప్పిన తప్పుడు లెక్కలు అన్నీ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తేలిపోతాయని కేటీఆర్ అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను మోసం చేస్తున్నప్పటికీ కృష్ణా జలాల నుంచి మొదలుకొని అంతర్రాష్ట్ర వ్యవహారాల్లో తెలంగాణ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నా బీజేపీ ఒక్క మాట కూడా మాట్లాడడం లేదని కేటీఆర్ ఆరోపించారు. అందుకే తెలంగాణ ప్రయోజనాలకు, భవిష్యత్తుకు వ్యతిరేకులైన ఈ రెండు జాతీయ పార్టీలను వారి తెలంగాణ వ్యతిరేక ఎజెండాలను ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఈ రెండు పార్టీలకు భవిష్యత్తులో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్న కేటీఆర్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పురపాలక ఎన్నికల్లో సమిష్టిగా కలిసి కొట్లాడి కాంగ్రెస్‌పైన ఘనమైన విజయం సాధించేలా ప్రయత్నం చేయాలని సూచించారు. ఇందుకోసం ఎక్కడికక్కడ కాంగ్రెస్ పార్టీ పరిపాలన వైఫల్యాలను, హామీల అమలు మోసాన్ని ప్రజల దగ్గరికి తీసుకుపోవాలని సూచించారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభవార్త

విక్రమార్క ఈ సమయంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభవార్త చెప్పారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్నవారు డబ్బుల కోసం నిరీక్షించవలసిన అవసరం లేదని, నిర్మాణ దశలవారీగా నిధులను నేరుగా వారి ఖాతాలలోకి విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

### వేగంగా పూర్తి చేస్తే నిధులు అంతే వేగంగా విడుదల

పేదలందరికీ సొంతింటి సౌకర్యం కల్పించడమే మన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని భట్టి విక్రమార్క అన్నారు. సొంత స్థలం ఉన్న లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని ఆయన ఇంటి నిర్మాణం ఎంత వేగంగా పూర్తి చేస్తే నిధులు అంతే వేగంగా విడుదల చేయబడతాయి అని తెలిపారు.

### ఇందిరమ్మ ఇళ్ళ కోసం ప్రభుత్వం 22,500 కోట్ల రూపాయలు

లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఎటువంటి జాతీయం జరగడంలేదని ప్రతివారం నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు జారీలో జాప్యాన్ని పూర్తిగా నివారించాలని అధికారులకు దిశా నిర్దేశం చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఇప్పటికే మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లకు ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కేటాయించారు. దీనికోసం ప్రభుత్వం 22,500 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు.

### రామగుండం అభివృద్ధిపైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

అంతేకాదు రామగుండంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆయన రామగుండం అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. గృహ నిర్మాణంతో పాటు, పారిశ్రామిక ప్రాంతమైన రామగుండం అభివృద్ధి పైన ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రామగుండంలో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. సింగరేణిని పరిరక్షించుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఒక కోటి రూపాయల ప్రమాద భీమాను అందిస్తుందని పేర్కొన్నారు.

# సచివాలయంలో సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా

పెంపు జీవో బయటకు వస్తే, ఆ శాఖ మంత్రి అయిన కోమటిరెడ్డి 'నాకు తెలియదు, నా దగ్గరికి ఫైల్ రాలేదు' అని నిస్సహాయత వ్యక్తం చేయడం ప్రభుత్వంలో పాలన ఏ స్థాయిలో ఉందో చెబుతోందన్నారు. "శాఖ ఒకరిది, పెత్తనం మరొకరిది అన్నట్లుగా ఉంది. పలు శాఖలకు తానే మంత్రినని చెప్పుకొనే కోమటిరెడ్డి, ఇప్పుడు తన శాఖలో ఏం జరుగుతుందో తనకు సంబంధం లేదనడం విడ్డూరం. టికెట్ల రేట్ల పెంపు సీఎం నిర్ణయమేనని ఆయన చెప్పకనే చెబుతున్నారు. అంటే, సినిమా శాఖకు మంత్రి ఉన్నట్టా లేనట్టా?" అని హరీశ్ రావు ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై హరీశ్ రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. "రేవంత్ రెడ్డి గారు, మీరు నడుపుతోంది సర్కారా లేక సర్కస్ కంపెనీనా?" అని నిలదీశారు. అసెంబ్లీ సాక్షిగా తాను సీఎంగా ఉన్నంతకాలం టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోలు ఉండవని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు రాత్రికి రాత్రే జీవోలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే మూడు సినిమాలకు అడ్డగోలుగా రేట్లు పెంచుతూ జీవోలు ఇచ్చారని, మరో సినిమాకు కూడా సిద్ధమవుతున్నారని ఆరోపించారు. సభను, ప్రజలను ఇంత నిస్సిగ్గుగా తప్పుదోవ పట్టించడం తగదన్నారు. హైకోర్టు మొట్టికాయలు వేసినా ప్రభుత్వ తీరు మారకపోవడం శోచనీయమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం సినీ పరిశ్రమపై రాజకీయ కక్ష సాధిస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. "పాలకుడు పాలసీతో ఉండాలి కానీ, పగతో ఉండకూడదు. వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అన్నందుకు ఒక హీరో సినిమాపై కక్షగడతారు. మీ పేరు మరిచినందుకు మరో హీరోను జైలుకు పంపుతారు. ఇప్పుడు మీకు నచ్చిన వారికి రూ. 600 టికెట్ రేటుకు అనుమతి ఇస్తారా?" అని ప్రశ్నించారు. "గత పదేళ్లు కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సినిమా పరిశ్రమను కంటికి రెప్పలా కాపాడుకున్నాం. ఎక్కడా వివక్ష చూపలేదు. అందుకే ఇవాళ తెలుగు సినిమా ఆస్కార్ స్థాయికి ఎదిగింది. ప్రపంచం గర్వించేలా మన సినిమాలు తయారవుతున్నాయి. 50, 60 ఏళ్లుగా ఎంతోమంది కష్టపడి నిర్మించుకున్న ఈ పరిశ్రమ వాతావరణాన్ని మీ అహంకారంతో, మీ పిచ్చి చేష్టలతో, మీ పగ ప్రతీకారాలతో, మీ చిల్లర రాజకీయాలతో నాశనం చేస్తున్నారు. ప్రభుత్వమంటే అందరినీ సమానంగా చూడాలి. ఒకరికి చుట్టం మరొకరికి శత్రుత్వం ఉండకూడదు. సినిమా వాళ్లను కూడా మీ రాజకీయాలకు వాడుకోవడం సిగ్గుచేటు. ఇది ప్రజా పాలన కాదు.. ఇది మీ పాపిష్టి పాలన కు పరాకాష్ఠ. మొన్న ఎన్నికల్లో ఓడిపోయి, నేడు రాజ్యాంగేతర శక్తిగా ఎదిగి సినిమా టికెట్ల రేట్లను శాసిస్తున్న ఆ కనిపించని శక్తి ఎవరో? ఒక్కో సినిమాకు కమీషన్ల రూపంలో ఎన్ని కోట్లు వసూలు చేస్తున్నారో? ఆ వివరాలన్నీ త్వరలోనే బయటపెడతాం" అని అన్నారు. సినిమా టికెట్ల రేట్ల కమీషన్ల దందాపై గవర్నర్ తక్షణమే దృష్టి సారించి, సమగ్ర విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్ రావు స్పష్టం చేశారు.

# పవన్ కల్యాణ్ అరుదైన ఘనత

కేవలం శారీరక సాధనకే పరిమితం కాకుండా, జపనీస్ సమురాయ్ మార్షల్ సంప్రదాయాలపై లోతైన అధ్యయనం చేసి, పరిశోధించి, అత్యంత నిబద్ధతతో వాటిని అనుసరించారు. పలు సినిమాల్లో ఈ మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శిస్తూ వీటికి విస్తృత గుర్తింపు తీసుకొచ్చారు. అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి, తమ్ముడు, ఖుషి, అన్నవరం, ఓజీ వంటి చిత్రాల ద్వారా మార్షల్ కళలను తెరపై ప్రదర్శిస్తూ వాటికి విశేష గుర్తింపు వచ్చేలా చేశారు.

### అరుదైన గౌరవంతో పాటే

మార్షల్ ఆర్ట్స్ పట్ల పవన్ చూపిన నిరంతర, దీర్ఘకాలిక అంకిత భావాన్ని గుర్తించిన అంతర్జాతీయ సంస్థలు ఆయనకు పలు ప్రతిష్ఠాత్మక గౌరవాలు అందించాయి. జపాన్ సంప్రదాయ యుద్ధ కళల్లో అత్యంత గౌరవనీయమైన సంస్థలలో ఒకటైన 'సోగో బుడో కన్‌రి కై' నుంచి ఆయనకు ఫిఫ్త్ డాన్ (ఐదవ డాన్) పురస్కారం లభించింది.

అలాగే, జపాన్ వెలుపల 'సోకే మురమత్సు సెన్సై'లోని 'టకెడా షింగెన్ క్లాన్ణలో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగా ఆయన నిలిచారు. ఇది జపాన్ వెలుపల చాలా అరుదుగా లభించే గౌరవం. అంతే కాకుండా, గోల్డెన్ డ్రాగన్స్ సంస్థ ద్వారా ఆయనకు 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ణ అనే విశిష్ట బిరుదుతో సత్కారం కూడా అందించారు. అధునాతన శిక్షణలో భాగంగా, భారతదేశంలో జపాన్ యుద్ధ కళల్లో టాప్ ప్రావీణ్యుల్లో ఒకరైన ప్రముఖ బుడో నిపుణుడు హాన్షి ప్రొఫెసర్ డాక్టర్ సిద్ధిక్ మహ్మూదీ వద్ద పవన్ కళ్యాణ్ శిక్షణ పొందారు. ఆయన మార్గ దర్శకత్వంలో పవన్ 'కెండో'లో సమగ్ర శిక్షణ పొంది, ఉన్నత స్థాయి సాంకేతిక నైపుణ్యం, లోతైన అవగాహన సంపాదించారు. ఈ మైలురాయి ద్వారా సినిమా, శాస్త్రీయ యుద్ధ కళలు, యుద్ధ తత్వశాస్త్రం ఈ మూడింటినీ అంతర్జాతీయ వేదికపై సమన్వయం చేయగలిగిన అతి కొద్దిమంది భారతీయ ప్రముఖుల్లో ఒకరిగా పవన్ కళ్యాణ్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. యుద్ధకళ సాధకులు, అభిమానుల దృష్టిలో 'కెంజుట్సు'లో పవన్ కళ్యాణ్ ప్రవేశం అనేది కేవలం ఒక గౌరవం మాత్రమే కాదు. క్రమశిక్షణ, వినయం, నిరంతర అభ్యాసం వంటి విలువలతో నిండిన జీవితకాల ప్రయాణానికి ప్రతిబింబం. సినిమాల విషయానికొస్తే పవన్, హరీష్ శంకర్ కాంబో 'ఉస్తాద్ భగత్ సింగ్ణ రిలీజ్‌కు రెడీగా ఉంది.

### ప్రజా నాయకుడిగా..

సినీ నటుడిగా తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించకున్న పవన్ ఇతర విభాగాల్లోనూ సత్తా చాటారు. రచయితగా, దర్శకుడిగా, స్టంట్ కోఆర్డినేటర్‌గా, కొరియోగ్రాఫర్‌గా, గాయకుడిగా ఇలా తన ప్రతిభను చాటుకున్నారు. అలాగే రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఏపీ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూ, ప్రజా నాయకుడిగా మన్ననలు పొందుతున్నారు. రోడ్లు, పర్యావరణ పరిరక్షణ, గిరిజన ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.

# అదనపు ఎమ్మార్వోలను నియమిస్తాం

ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల వల్లే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే జోరు కొనసాగుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. పెద్దపల్లి సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతిపక్ష నేత కేటీఆర్ పైన కూడా ఘాటు విమర్శలు చేశారు.

వరుస ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని తిరస్కరిస్తున్నా.. మున్సిపల్ ఎన్నికల్లో గెలుస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. సొంత కుటుంబంలోని ఆడబిడ్డకు న్యాయం చేయలేని వారు, రాష్ట్ర ప్రజలకు ఏం చేస్తారని ప్రశ్నించారు. గత ప్రభుత్వం కేవలం కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, పేదలకు ఇళ్లు కట్టాలనే ఆలోచన చేయలేదని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటి పనులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని, త్వరలోనే శుభవార్త వింటారని భరోసా ఇచ్చారు. పట్టణాల్లో ఇద్దరు ఎమ్మార్వోల నియామకం అనేది తెలంగాణ రెవెన్యూ వ్యవస్థలో ఒక విప్లవాత్మక మార్పుగా ఉండబోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# అవసరమైతే 144 సెక్షన్ విధించండి

అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను ఆదేశించింది. సంక్రాంతి పండుగ వేళ కోడి పందాల నిర్వహణలో కోళ్ల కాళ్లకు కత్తులు కట్టడం ద్వారా జీవహింసకు పాల్పడుతున్నారని అక్రమ మద్యం, జూదం వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయని వాటిని నిలువరించాలని కోరుతూ ఏపీ హైకోర్టులో పలు పిటిషన్‌లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్‌లపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా 2019లో జారీ చేసి ఆదేశాలను కోర్టు అధికారులకు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి గుర్తుచేశారు. అలాగే గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన కొన్ని తీర్పులకు అనుగుణంగా చర్యలు ఉండాలని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లో జంతువులపై క్రూరత్వాన్ని నిరోధించే సంఘాలు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులు, తహసీల్దార్లు, జంతు సంక్షేమ సంస్థల ప్రతినిధులతో కూడిన ఉమ్మడి తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా ప్రధానంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో కోడి పందాల వేదికలను గుర్తించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అవసరమైతే సీఆర్‌పీసీ 144 సెక్షన్ అమలు చేయడం ద్వారా కోడి పందాలు జరగకుండా చూడాలని చెప్పారు. ఇందుకోసం ఉపయోగించే పరికరాలను, బెట్టింగ్ డబ్బును స్వాధీనం చేసుకోవాలని అధికారులను జస్టిస్ వెంకట జ్యోతిర్మయి తెలిపారు. ఏపీ జూద నిరోధక చట్టం-1974ను కఠినంగా అమలు చేయాలని తేల్చిచెప్పారు. నిబంధనలను సక్రమంగా అమలు చేయకపోతే అధికారులు వ్యక్తిగతంగా బాధ్యులవుతారని హెచ్చరించింది. అంతేకాకుండా ఈ కార్యక్రమాలకు వ్యతిరేకంగా గ్రామ స్థాయిలో అవగాహన ప్రచారాలు నిర్వహించాలని సూచించారు. నిబంధనల ఉల్లంఘనలు జరిగితే తగిన చర్యలు తీసుకునే స్వేచ్ఛ పోలీసులకు ఉందని జస్టిస్ వెంకట జ్యోతిర్మయి తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇక, సంక్రాంతికి ముందు నుంచే ఏపీలో (ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో) కోడి పందాల శిబిరాలు మొదలవుతుంటాయి. అయితే కోడి పందాలపై ఆంక్షలు ఉన్నప్పటికీ గట్టు చప్పుడు కాకుండా జరుగుతుంటాయనేది అందరికి తెలిసిందే. ఈ పందాలు చూసేందుకు ఏపీలోని ఇతర ప్రాంతాల నుంచే కాకుండా తెలంగాణతో సహా ఇతర రాష్ట్రాల నుంచి జనాలు గోదావరి జిల్లాలకు చేరుకుంటారు. దీంతో పూర్తిగా సందడి వాతావరణం ఉంటుంది. అయితే కోడి పందాల్లో బెట్టింగ్ కూడా భారీగా సాగుతుంది. కోడి పందాల పోటీల్లో వేల నుంచి మొదలుకుని లక్షల వరకు బెట్టింగ్‌లు సాగుతుంటాయి. మొత్తంగా సంక్రాంతి పండుగ ముగిసేసరికి కోట్లాది రూపాయలు చేతులు మారుతుంటాయని చెబుతుంటారు.

# రాజకీయాల్లోకి నా బిడ్డల్ని రానివ్వను

సంక్రాంతి పండుగను జరుపుకోవడం భారతీయ సంప్రదాయంలోని విశిష్టతని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. అయితే ఇటీవలి కాలంలో వాతావరణ మార్పుల ప్రభావంతో ఋతువుల స్వభావమే మారుతున్నట్లు కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్ని మార్పులు వచ్చినా, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మూలాలను మరిచిపోకుండా ఉండాలన్న ఉద్దేశంతోనే ప్రతి సంవత్సరం స్వర్ణభారత్ ట్రస్ట్‌లో పండుగల వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

### నేనెప్పుడూ వారసత్వాన్ని ప్రోత్సహించలేదు..

తాను దేశానికి ఉపరాష్ట్రపతిగా రాణించినా తన కుటుంబం నుంచి రాజకీయంగా ఎవరు ముందుకు రాకపోవడానికి గల కారణాలను వెంకయ్య నాయుడు బయటపెట్టారు. రాజకీయాల్లో వారసత్వ భావనను తాను ఎప్పుడూ ప్రోత్సహించలేదని వెంకయ్యనాయుడు స్పష్టం చేశారు. అదే కారణంతో తన కుమారుడు, కుమార్తెను రాజకీయ రంగంలోకి తీసుకురాలేదని తెలిపారు. పిల్లలకు మనం ఇచ్చే అసలైన సంపద ఆస్తులు కాదని, సంస్కృతి, విలువలు, సంప్రదాయాలే నిజమైన వారసత్వమని ఆయన అభిప్రాయపడ్డారు. తన జీవితకాలంలో సంపాదించిన అనుభవం, సేవాభావానికి ప్రతీకగా స్వర్ణభారత్ ట్రస్ట్‌ను మాత్రమే వారసత్వంగా పిల్లలకు అప్పగిస్తున్నానని చెప్పారు. ఈ ట్రస్ట్ సేవలను భవిష్యత్తులో కొనసాగించాలని తన కుమార్తెకు సూచించినట్లు తెలిపారు.

### అమరావతి అభివృద్ధికి..

హైదరాబాద్ నగర అభివృద్ధిని ప్రస్తావిస్తూ, అది దేశంలోనే ఒక అద్భుత నగరంగా ఎదిగిందని వెంకయ్యనాయుడు అన్నారు. అలాంటి సమగ్ర అభివృద్ధి నమూనా ఆంధ్రప్రదేశ్‌కు కూడా అవసరమని చెప్పారు. ప్రత్యేకంగా రాజధాని అమరావతి కూడా హైదరాబాద్ తరహాలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి తగిన సహకారం లభిస్తుందనే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ సంక్రాంతి వేడుకల్లో ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు, ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొని సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యంపై ప్రసంగించారు. పండుగల ద్వారా తరతరాలకు విలువలను అందించాల్సిన అవసరం ఉందన్న సందేశంతో ఈ కార్యక్రమం సాగింది.

# చంపేస్తున్న చలి.. కశ్మీర్‌లో పాక్షికంగా గడ్డకట్టిన దాల్ సరస్సు..



ఉత్తరాది రాష్ట్రాల ను చలి చంపేస్తోంది. ముఖ్యంగా హిమాలయాల సమీపంలో ఉన్న రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు పడిపోయాయి. జమ్ము కశ్మీర్ లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉన్నది. వీధుల్లో, ఇండ్లపైన ఎక్కడికక్కడ మంచు పేరుకుపోయింది. కశ్మీర్ లోయలోని సరస్సులు, చెరువులు, కుంటలలో ఉన్న నీరు గడ్డ కట్టుకుపోయింది. కశ్మీర్‌లో ప్రముఖ పర్యాటక ప్రాంతమైన దాల్ సరస్సులో కూడా చలి తీవ్రతకు నీరు పాక్షికంగా గడ్డకట్టింది. సరస్సు పైభాగంలో చాలావరకు నీరు గడ్డకట్టి మంచు పొర ఏర్పడింది. ఇలాంటి సమయంలో దాల్ సరస్సును వీక్షించడం భక్తులకు సరికొత్త అనుభూతిని ఇస్తుంది. దాల్ సరస్సుపై మంచుపొర కప్పిన దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు..

# మల్లన్న దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి..

**- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**



తొగుట : జప్తిలింగారెడ్డి పల్లిలో వెలసిన సింగరాల మల్లన్న ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు. సింగరాల మల్లన్న దేవాలయంలో జరిగిన జాతర కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దయతో ఈ సంవత్సరం పుష్కలంగా కాలమైందని, యాసంగిలో కూడా పెద్ద మొత్తంలో పంటలు పండి.. రైతులు సంతోషంగా ఉండాలని ఆయన కోరుకున్నారు. ఎల్లమ్మ దేవాలయంలోనూ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అభివృద్ధికి కృషి చేసిన దాతలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. సింగరాల మల్లన్న దేవాలయ నిర్మాణం ఎంతో ఆకట్టుకునే విధంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, సర్పంచ్‌లు బక్క కనకయ్య, పన్యాల ప్రవీణ్ రెడ్డి, ఉప సర్పంచ్ నూనె శ్యామల, నాయకులు చిలువేరు మల్లారెడ్డి, బండారు స్వామి గౌడ్, నంట పరమేశ్వర్ రెడ్డి, చంద స్వామి, తగరం అశోక్, సుభాష్ గౌడ్, బోయిని శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, కొండల్ రెడ్డి, దుబ్బాక కనకయ్య, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అస్మాన్ ఘాడ్ డివిజన్‌ను ఎస్సీలను కేటాయించాలి



మలక్ పేట్(ప్రశ్న న్యూస్) భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ బాబును కలిసారు. మలక్ పేట్ లో కొత్తగా ఏర్పడిన అస్మాన్ ఘాట్ డివిజన్ ను ఎస్సీలను కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీ ఏర్పడిన నాటి నుంచి మలక్ పేట్ ఏ ఒక్క డివిజన్ కూడా ఎస్సీలను కేటాయించలేదని వారు పేర్కొన్నారు. వినతి పత్రం అందచేసిన వారిలో అసోసియేషన్ నాయకులు శ్యామ్ రావు, గోపాల్, ధర్మేందర్, వెంకటస్వామి, నర్సింగ్ రావు, సాయిలు తదితరులు ఉన్నారు.

# నేతలతో కలిసి పెద్దకర్మ కు హాజరైన ఏనుగుల కనుకయ్య



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఏనుగుల విజయ్ కుమార్ మాతృమూర్తి పెద్దకర్మ కార్యక్రమానికి విలాసాగర్ గ్రామ సర్పంచ్, జిల్లా కురుమ



సంఘం మాజీ అధ్యక్షులు ఏనుగుల కనుకయ్య హాజరయ్యారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య, ఇతర కురుమ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.

# పద్మశాలి సంఘం అధ్యక్షులు రవీందర్ కు చిరు సన్మానం



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ఇటీవల గ్రామ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన శ్రీపతి రవీందర్ ను ఆదివారం ఆయన ఆత్మీయ మిత్రులు చిరు సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు రవీందర్‌కు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. గ్రామ పద్మశాలి సంఘ అభివృద్ధికి, ఐక్యతకు రవీందర్ నాయకత్వంలో మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అతికం నాగసాయి, గడ్డం శ్రీనివాస్, ముద్దం ప్రసాద్, పులి పర్శరాం, గాజర్ల శ్రీనివాస్, పులి ప్రసాద్, మహేష్, తాళ్లపల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# బూరుగుపల్లికి 43 ఏళ్ల తర్వాత రామ రత్నయ్య గురువు రాక - భావోద్వేగ క్షణాలు

**-ఓనమాలు నేర్పిన గురువుతో మధుర క్షణాలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన శ్రీపెరంబుదూరి రామ రత్నయ్య (రిటైర్డ్ టీచర్) 43 సంవత్సరాల తర్వాత తన సొంత గ్రామానికి రావడం గ్రామస్తులకు ఆనందాన్ని కలిగించింది. ఈ సందర్భంగా ఆయన గ్రామ వీధుల్లో తిరుగుతూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్ననాట ఆయన వద్ద ఓనమాలు నేర్చుకున్న పలువురు గ్రామస్తులు తమ గురువును కలిసి ఆశీర్వాదాలు తీసుకొని, ఘనంగా సన్మానించారు. గురువుతో కలిసి బాల్యంలోని మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ భావోద్వేగంగా మురిసిపోయారు. గ్రామ అభివృద్ధి, విద్యా విలువలపై అప్పటి రోజులను గుర్తు చేసుకుంటూ రామ రత్నయ్య గ్రామస్తులతో ఆత్మీయంగా ముచ్చటించారు. గురువు రాక బూరుగుపల్లిలో ప్రత్యేక ఉత్సాహాన్ని తీసుకువచ్చింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కల్లెపల్లి చంద్రయ్య,గంగిపల్లి సాయిలు, ముద్దం ప్రసాద్, కనపర్తి వెంకటాచారి,తదితరులు పాల్గొన్నారు.

# చలికాలం...జర భద్రం

## స్కూల్ పిల్లలు, ఉద్యోగస్తులు వృద్దులు పై చలి ప్రభావం

మేడ్చల్ (ప్రశ్న న్యూస్) గత కొద్ది రోజులుగా చలి తీవ్రత పెరుగుతోంది. ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు, గాలులు వీయడంతో సాధారణ ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా స్కూల్ పిల్లలు, ఉద్యోగం చేసేవారు చలితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### స్కూల్ పిల్లల ఇబ్బందులు

ఉదయం పూట ఉష్ణోగ్రతలు తగ్గిపోవడంతో చిన్నారులు వణుకుతున్నారు.
పొగమంచు కారణంగా స్కూల్కు వెళ్లే సమయంలో రోడ్లపై ప్రమాద భయం పెరిగింది.
చలి వల్ల దగ్గు, జలుబు, జ్వరం వంటి సమస్యలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.
తల్లిదండ్రులు పిల్లలను ఉదయం తొందరగా స్కూల్కు పంపేందుకు ఆందోళన చెందుతున్నారు.
కొందరు స్కూల్స్లో విద్యార్థుల హాజరు తగ్గిన పరిస్థితి కనిపిస్తోంది.

### ఉద్యోగం చేసేవారి ఇబ్బందులు

ఉదయం, రాత్రి షిఫ్టుల్లో పనిచేసే ఉద్యోగులు చలితో ఇబ్బందులు పడుతున్నారు.
ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ఉద్యోగులకు చలి, పొగమంచు పెద్ద సమస్యగా మారింది.
భవన నిర్మాణ కార్మికులు, ఔట్డోర్ వర్క్ చేసే కార్మికులు పని చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
చలి కారణంగా ఆలస్యంగా ఆఫీసులకు చేరడం, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి.
చిన్న పిల్లలు, వృద్ధులు తప్పనిసరిగా వేడి దుస్తులు ధరించాలి.
ఉదయం వేళల్లో అవసరం లేకపోతే బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలి.
వాహనదారులు పొగమంచు సమయంలో నెమ్మదిగా ప్రయాణించాలి.
మొత్తంగా చలికాలం ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో కూడా చలి కొనసాగుతుందని వాతావరణ శాఖ సూచిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం, స్వైన్ఫ్లూ కేసులు పెరుగుతున్నాయి. అస్తమా, సీవోపీడీ (క్రానిక్ అబ్ స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్), అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉంది, శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా వాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చెస్ట్, ఉస్మానియా, గాంధీ, ఫీవర్ అస్పతుల ఓపి విభాగానికి వచ్చే రోగుల్లో సీజన్ కు సంబంధించిన కేసులు పెరుగుతున్నాయి.

### తేమ శాతం

వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పాడివారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతి హీనంగా మారుతోంది. అరికాళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయి. శరీరంలో తేమ శాతం తగ్గడంతో ధర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై



పొడిబారిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు వివరించారు. చేతులపై వగుల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఈ ఇబ్బందులుంటాయని, పేర్కొంటున్నారు. ఇన్ ఫెక్షన్ పెరుగుతుందని

### దగ్గు, ఆయాసం

వాతావరణం చల్లగా ఉండడడంతో ప్రజలు సేవియర్ అలర్జీ బ్రాంక్రిటిష్ట బారినపడుతున్నారు. వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు, ఆయాసం, గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది. జదారు రోజుల్లో తగ్గే జబ్బు, అలర్జీలు ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటున్నాయని వైద్యులు తెలిపారు. న్యుమోనియా, అస్తమా వంటి జబ్బులు కూడా పెరిగాయంటున్నారు.

### అస్తమా ఉంటే అవస్థే

బస్తమా, న్యుమోనియా, సీవోపీడీ, గుండె వ్యాధులతో బాధపడే వారికి రవికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రవేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా, ఏసీ గదుల్లో



ఉన్నా ఆస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఆస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

### నీరు వేడిచేసి తాగాలి

దుస్తులు ధరించాలి. శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పానీయాలు, ఐస్క్రీమ్లు తీసుకోవద్దు. గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలి. ఐదారుసార్లు చేయాలి. ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముంది. ఫ్రిజ్లో పెట్టిన నీరు తాగొద్దు, వేడి ఆహారం తీసుకోవాలి. ఈఎన్టీ సమస్యలున్న వారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలి.

### గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి

చలికాలంలో గుండె ఇబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. కొన్నిసార్లు ఇన్ఫెక్షన్ల వల్ల కూడా రక్తనాళాలు రప్చర్ అవుకుంటాయి. చలి ఎక్కువగా ఉంటే వాకింగ్ చేయొద్దు. అధిక బరువు, ఆస్తమా, గుండె అబ్బులున్న వారు వాకింగ్ విషయలో ఆప్రమత్తంగా ఉండాలి. చలికాలంలో స్మోకింగ్ చేయడం మానివేయాలి. స్మోకింగ్, విషపదార్థాల వల్ల ముప్పు ఏర్పడుతుంది. ఆల్కహాల్ తీసుకుంటే గుండె సమస్యలు వస్తాయి. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలి. మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దు. పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలి. శ్వాసకోశ, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలి.

# పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు

## సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి

## ఎస్పీ: డి. వి. శ్రీనివాస రావు,

మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ జిల్లా పరిధిలో పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీస్ శాఖ కఠిన చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ డి. వి. శ్రీనివాస రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరహా అక్రమ కార్యకలాపాలు శాంతిభద్రతలకు భంగం కలిగించడమే కాకుండా యువతను తప్పుదోవ పట్టించే ప్రమాదం ఉందని అన్నారు అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయడం జరిగిందని, అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నిరంతర వాహన తనిఖీలు, రాత్రి--పగలు గస్తీ ముమ్మరం చేసినట్లు తెలిపారు. పేకాట, కోడిపందాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో గానీ లేదా డయల్--100 ద్వారా గానీ పోలీసులకు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలను కోరారు. ప్రజలు అందించే సమాచారం ఆధారంగా తక్షణమే చర్యలు చేపడతామని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని ఆయన హామీ ఇచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో కీలకమని, చట్ట



విరుద్ధ కార్యకలాపాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# ప్రభుత్వం, ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి పనులకు శ్రీకారం

**నిజామాబాద్ నగర సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషి**

**నగరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ వెల్లడి**

**ఆర్ అండ్ బి అతిథి గృహంలో కలెక్టర్ తో భేటీ**

**పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే, అదనపు కలెక్టర్**





నిజామాబాద్(ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం, ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి పనులను నిరంతర ప్రక్రియగా చేపడుతోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని వివిధ డివిజన్లలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, అదనపు కలెక్టర్ అంకిత్ తదితరులతో కలిసి అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపనలు చేశారు. అంతకుముందు రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లను కలెక్టర్ ఇలా త్రిపాఠి కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. నూతనంగా జిల్లా పాలనాధికారిగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ కు వారు అభినందనలు తెలియజేసి, జిల్లా ప్రగతిపై కొద్దిసేపు చర్చించారు.

నగరంలోని ఆయా డివిజన్లలో రూ. 60 కోట్ల టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపడుతున్న అంతర్గత రోడ్లు, సీసీ డ్రెయిన్లు, కల్వర్టుల నిర్మాణ పనులకు వినాయకనగర్ వద్ద శంకుస్థాపన చేశారు. అదేవిధంగా సుమారు రూ. 6 కోట్లను వెచ్చిస్తూ అధునాతన సాంకేతికతతో ఫులాంగ్ రైతు బజార్ వద్ద ఏర్పాటు చేయదలచిన ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ, మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయల నిధులను వెచ్చిస్తూ రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా విస్తరణ వంటి అభివృద్ధి పనులను చేయిస్తున్నామని అన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కలిసికట్టుగా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ తమ ప్రభుత్వం అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోందన్నారు. నగర అభివృద్ధి కోసం మంజూరైన నిధులే ఇందుకు నిదర్శనం అని అన్నారు. గతంలో నిధుల కేటాయింపులో వివక్ష ఉండేదని, కానీ ఇప్పుడు పార్టీలకు అతీతంగా 60 డివిజన్లలో ఒక్కో డివిజన్‌కు కోటి రూపాయలు చొప్పున నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, అంతర్గత రోడ్ల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతులకు పెద్దపీట వేస్తున్నామని, తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత స్వల్ప కాలంలోనే నగర ప్రగతి కోసం రూ. 500 కోట్ల పైచిలుకు నిధులు ఖర్చు చేశామని అన్నారు. నగరాన్ని ఒక 'మోడల్ సిటీ'గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఇకముందు కూడా మరిన్ని నిధులు తెచ్చి నగర సమగ్ర అభివృద్ధికి నిరంతర కృషిని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమాలలో నుడా చైర్మన్ కేశవేణు, మాజీ ఎమ్మెల్సీ అర్కెల నర్సారెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ట్రాన్స్కో ఎస్ఈ రాజేశ్వర్ రావు, డీ.ఈ శ్రీనివాస్, ఏ డీ.ఈ తోట రాజశేఖర్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సోమనాథ్ ఆలయం భారత సంస్కృతి, ఆత్మగౌరవానికి ప్రతీక : మేడ్చల్ బీజేపీ నాయకులు

### రామలింగేశ్వర స్వామి ఆలయంలో బీజేపీ నాయకుల ప్రత్యేక పూజలు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) విదేశీ ముష్కరుల దాడులను ఎదుర్కొంటూ సామాజిక, సాంస్కృతిక పునరుజ్జీవనం ద్వార హిందూ సమాజ స్వాభిమానాన్ని సగర్వంగా నిలిపిన సోమనాథ్ ఆలయంపై దాడులు జరిగి వెయ్యేళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు శనివారం మేడ్చల్ జిహెచ్ఎంసి పరిధిలోని రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ సోమనాథ్ ఆలయంపై 1026వ సంవత్సరంలో జరిగిన దాడికి నేటి 2026వ సంవత్సరానికి 1000 సంవత్సరాలు పూర్తయిందని వారు స్పష్టం చేశారు. 1951లో డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఆలయ పునర్నిర్మాణానికి 75 ఏళ్లు గడిచాయని తెలుపగా సోమనాథ్ ఆలయం భారత సంస్కృతి, ధర్మబలం, ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన సహస్ర సంకల్ప యాత్ర దేశవ్యాప్తంగా ఈ చారిత్రక సందర్భానికి మరింత ప్రాధాన్యం చేకూరుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బొజ్జ రాఘవ రెడ్డి, మాజీ పురపాలక సంఘం అధ్యక్షుడు కొండం ఆంజనేయులు ముదిరాజ్, కార్యదర్శులు బండి విష్ణుమూర్తి, సురేందర్ రెడ్డి, సీనియర్ మహిళ నాయకురాలు బచ్చు కృష్ణప్రియమల్లారెడ్డి, బొజ్జ వంశీధర్ రెడ్డి, ఆనంద్, నర్సింగ్ రావు, శ్రీపాల్ రెడ్డి, పురుషోత్తం, సాయికుమార్ పాల్గొన్నారు.

## క్రికెట్ (apl ) ఔరాంగబాద్ లో ప్రీమియర్ లీగ్ ప్రారంభం



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) మెదక్ మున్సిపాలిటీలోని మోదటి వార్డులో ఏ పీ యల్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం అయ్యంది. లెజెంట్స్,ఈగిల్స్, టైగర్–, రైసర్స్, వా రియర్ ఐదు టీమ్ లు పాల్గొన్నాయి.ఈ ప్రీమియర్ లీగ్ కు స్పాన్సర్స్ గా బుద్ద రాజు,భూపతి యాదవ్ ,డాక్టర్ కృష్ణ, సత్యం యాదవ్, కస్తూరి యాదగరి, బుద్ద సత్యనారాయణ క్రికెట్ సామాగ్రిని క్రీడాకారులకు అందజేశారు. ప్రీమియర్ లీగ్ కు హవెలి ఘనపూర్ మండలం ఎస్ ఐ సత్యనారాయణ టాస్ వేసి ప్రీమియర్ లీగ్ ను (ఏ పీ యల్) రెండవ సిజన్ ను ప్రారంభించారు.. ఈ ఐదు టీమ్ ల విజేతలకు మొదటి బహుమతి గా 3500 రూ. సెకండ్ బహుమతి 2500 రూ నగదుగా క్రీడాకారులకు అందజేయనున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసంగా ఉంటుందని నిర్వాహకులు చెప్పారు. ఏ పీ యల్ రెండవ సిజన్ లో యువకులు హెూరా హెూరిగా ఆడుతున్నారని చెప్పారు. ఈ ప్రీమియర్ లీగ్ లొ ఐదు టీంలు నువ్వా–నేనా అన్నట్లు అడారని క్రీడాకారులకు మంచి భవిష్యత్తు వుంటుందని ప్రశంసించారు.క్రీడాల్లో గెలుపు ఓటమి సహజమని ఓటమి చెందిన్నప్పుడు గెలుపు కు తొలి మెట్టు గా భావించాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ బద్ద రాజు, మాజీ కౌన్సిలర్ భీమరి కిషోర్, భూపతి యాదవ్,సత్యం యాదవ్,బుద్ద సత్యనారాయణ, కత్తురి యాదగిరి, డీలర్ వేంకటేశం,నాగన్నగారి గోపాల్ గౌడ్, మాస్కురి శ్రీనివాస్, నాగన్నగారి శ్రీను, దుర్గెం ధర్ పటేల్చరణ్ తేజ్,భరత్, శేఖర్,ఈశ్వర్, టి రాజు టీమ్ కెప్టెన్ గా వుంటూ వారి తోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు. ఆదివారం రోజున రెండవ సిజన్ ప్రారంభం అయిందని మంగళ వారం ముగుస్తుందని నిర్వాహకులు తెలియజేశారు.

## ముఖ్యం మంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపిన

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెల్పిన మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అనంతరం జిల్లా అభివృద్ధి, పార్టీ బలోపేతం, మున్సిపాలిటీ ఎన్నికల వ్యూహం, పార్టీ శ్రేణుల సమన్వయం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించినారు. పార్టీ క్రమశిక్షణకు అత్యధిక ప్రాధాన్యం, మున్సిపాలిటీ /వార్డు స్థాయి నాయకత్వ బలోపేతం,కార్యకర్తలఐక్యతవ్యవస్థీకరణ,యువతను పార్టీలో మరింత చేర్చుకునే వ్యూహాలు, మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా తీసుకోవాల్సిన చర్యలు వంటి కీలక అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను అధిష్టానం గుర్తించి ప్రోత్సహిస్తుందన్నారు. జిల్లాలోని 4 మున్సిపాలిటీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో, భారీ మెజారిటీతో విజయాలు సాధించాలి అని పిలుపునిచ్చారు.

# మంథనిలో ఏసీబీ నజర్...?

**అవినీతి అధికారుల్లో గుబులు గుబులు ..**

**అవినీతి అధికారుల లావాదేవీల పై నిఘా..**

**అప్పుడు ఎన్ని ఆస్తులు..**

**ఇప్పుడు ఎన్ని అక్రమ ఆస్తులు..**

**అవినీతి లెక్కల నిఘా..**



మంథని ( ప్రశ్న న్యూస్) అవినీతితో అక్రమార్కులకు పాల్పడుతూ... ప్రజలను పీడించే కొందరు అధికారుల భరతం పట్టేందుకు ఏసీబీ మంథనిపై నజర్ . సమాచారం.ప్రభుత్వ ఉద్యోగం అంటే ప్రజలకు సేవ చేస్తూ... ప్రజలు కట్టిన పన్నులతో జీతలతో తీసుంటారనేది అందరికి తెలుసు.అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఏసీబీ దాడులు నిర్వహించడంతో ఎక్కడో ఒక్క చోట అవినీతికి పాల్పడుతున్న అధికారులు పట్టుబడుతుండడం చూస్తున్నాం.అధికారులు మెరుపు దాడులు చేసి పట్టుకున్న కూడా కొంత మంది అవినీతికి పాల్పడుతున్న అధికారుల ప్రవర్తన మారడం లేదనే విమర్శలు ఉన్నాయి.అయితే పెద్దపల్లి జిల్లా మంథని మండల కేంద్రంలో 25 పైగా ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. అందులో వివిధ శాఖలకు సంబందించి కార్యాలయాలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి.ప్రభుత్వ సమయ వేళలో కొందరు అధికారులు మాత్రం సమయానికి కార్యాలయానికి రావడం లేదు.ఒక వేళ వచ్చిన అలా వచ్చామా..? ఇలా వెలమా..? అన్నట్టు కొందరు అధికారుల తీరు ఉంది.ఆ అధికారికి ఫోన్ చేస్తే... ఫీల్డ్ మీద ఉన్న... లేక జిల్లా మీటింగ్ లో ఉన్న అంటూ... ఫోన్ చేసిన వారికీ సమాధానాలు చెపుతున్నారు.మరి కొందరు అయితే ఫోన్ లిఫ్ట్ చెయ్యట్లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.కార్యాలయానికి అప్పుడో ఇప్పుడో అన్నట్టు చుట్టం చూపుల వచ్చే అధికారులు కూడా ఉన్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.ఓ కార్యాలయం అయితే బ్రోకర్లను అడ్డాగా మార్చుకోని అవినీతకి పాల్పడుతున్నట్లు కూడా ప్రజల నుండి తీవ్ర విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.కొన్ని కార్యాలయాల్లో కింది స్థాయి ఉద్యోగులు అందుబాటులో ఉంటున్నారు.కొందరు అయితే ఇష్టా నుసారంగా వ్యవరిస్తున్నారనే ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి.సేలవులో వెళ్లిన అధికారులు ఎన్ని రోజులు వెళ్ళారని అడుగుతె రెండు,రోజులు మూడు రోజులు అంటూ కింది స్థాయి ఉద్యోగులు అంటున్నారు.రిజిస్టర్ లో వారం పది రోజులకు సంబందించి సంతకాలు చేస్తున్నారా..? లేక కాగితంలో ఒక రోజు సెలవు పెట్టి వారం రోజులు తీసుకుంటున్నారు..? అనేది అనుమానాలు ప్రజల నుండి ఉత్పన్నమవుతున్నాయి.ఓ కార్యాలయం అయితే పైసలు ముట్టనిదే పైలు కదలదు అన్నట్టు బ్రోకర్ల తో అడ్డాగా మారినట్లు విమర్శలు ఉన్నాయి.అయితే ఓ మీ సేవ నుండే కార్యాలయానికి పైరవీలు నడుస్తున్నట్టు కూడా చర్చించుకుంటున్నారు.అవినీతి పాల్పడుతున్న అధికారుల పై ఏసీబీ కుడా పిర్యాదులు వెళ్లినట్లు సమాచారం.ప్రజలు కట్టిన పన్నులతో ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ... అవినీతికి పాల్పడుతున్న అధికారుల అవినీతి చిట్టా ఏసీబీ అధికారుల వద్ద ఉన్నట్టు విశ్వాసనియ సమాచారం.అయితే మంథనిలో కొందరు అధికారుల తీరు పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తినెలకొంది. అవినీతికి పాల్పడుతూ... లంచాలతో ప్రజలను పిడిస్తున్నా అధికారులను పట్టుకొవాలనే ప్రజల నుండి డిమాండ్లు కూడా ఉన్నాయి.నిజాయితీగా పని చేస్తూ...

ప్రజలకు అందుబాటులో ఉంటూ... సమస్యలను పరిష్కారిస్తున్న కొంత మంది అధికారులపై కూడా ప్రజల్లో ప్రశంసలు కుడా ఉన్నాయి. దీంతో అవినీతి అధికారుల్లో గుబులు గుబులు మొదలైనట్లు తెలుస్తోంది. ముఖ్యంగా అవినీతి అధికారుల లావాదేవీల పై ఏసిబి నిఘా పెట్టినట్లు విశ్వసనీయ సమాచారం అయితే అవినీతి అధికారులకు అప్పుడు ఎన్ని ఆస్తులు...

ఇప్పుడు ఎన్ని అక్రమ ఆస్తులు కూడా బెట్టరో కూడా అన్ని కోణాల్లో లెక్కలు తీయనున్నట్లు తెలుస్తుంది.అవినీతి లెక్కలపై నిఘా పెట్టనుంది. అన్ని సంక్రమంగా ఉన్న అంగట్లో శని అన్నట్లు మంథనిలో కొందరు అధికారుల తీరు ఉందని మంథనిలో టాక్ వినిపిస్తుంది.

# నూతన డివిజన్ ఏర్పాటు చేయకపోతే ఛలో బల్దియా

**అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాల్సిందే**

**డివిజన్ల ఏర్పాటులో శాస్త్రీయత లోపించింది**

**సంక్రాంతి తర్వాత కార్యాచరణ ప్రకటిస్తాం**

**శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**




పటాన్‌చెరు (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బల్దియా డివిజన్ల ఏర్పాటులో శాస్త్రీయత లోపించిందని ఒక లక్ష 20 వేల ఓటర్లు కలిగిన అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో కేవలం రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం ఇందుకు ఉదాహరణ అని.. ప్రజల ఆకాంక్షలు, అభిప్రాయలను బలపరుస్తూ వెంటనే మరో రెండు డివిజన్లు ఏర్పాటు చేయాలని.. లేనిపక్షంలో జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. కిష్టారెడ్డిపేట కేంద్రంగా నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో కిష్టారెడ్డిపేట గ్రామంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఆదివారం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సందర్శించారు. వారికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసి పరిధిలో నూతన డివిజన్ల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించిందని తెలిపారు. ఈ క్రమంలో పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని తెల్లాపూర్, అమీన్పూర్, బొల్లారం మున్సిపాలిటీలను జిహెచ్ఎంసిలో విలీనం చేయడంతో పాటు ఆరు డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. క్షేత్రస్థాయిలో అభిప్రాయాలు, సర్వేలు నిర్వహించకుండా కేవలం గూగుల్ మ్యాప్స్ ఆధారంగా డివిజన్లను ఏర్పాటు చేయడం అన్యాయమని అన్నారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో 1,20,000 ఓటర్లతో పాటు మూడు లక్షల జనాభా ఉండగా కేవలం రెండు డివిజన్లు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పరిపాలన వికేంద్రీకరణ, అభివృద్ధి జరగాలంటే 25 వేల నుండి 30 వేల ఓటర్లకు ఒక డివిజన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇప్పటికే ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి, బల్దియా కమిషనర్ కు వినతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో మరో రెండు నూతన డివిజన్లు ఏర్పాటు చేయాలని.. లేనిపక్షంతో వేలాది మందితో కలిసి హైదరాబాద్ లోని బల్దియా ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం పునరాలించకపోతే సంక్రాంతి తర్వాత మరో మారు సమావేశమై కార్యాచరణ ప్రకటిద్దామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఆయా గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, అఖిలపక్ష బృందం సభ్యులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అసభ్య గీతాలకు విద్యార్థుల నృత్యం

**పాఠశాలల ప్రిన్సిపాల్ ల నిర్లక్ష్యంపై తల్లిదండ్రుల ఆగ్రహం**

**సాంస్కృతిక కార్యక్రమాలపై పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు నిదర్శనం**

**నిర్వాహకుల వైఖరితో పాఠశాలల ప్రతిష్ఠ దెబ్బతింటుందంటూ ఆవేదన**

**విద్యా విలువలకన్నా వినోదమే ముఖ్యమా అని ప్రశ్నిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు**





మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ మండలంలోని పలు ప్రైవేట్ పాఠశాలలో శుక్రవారం జరిగిన సంక్రాంతి సంబరాల కార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహానికి గురవుతున్నాయి. విద్యార్థులు వేదికపై 'ఊ అంటావా.. మామ ఊఊ అంటావా', 'కుర్చీ మడతపెట్టి' వంటి అసభ్య సినిమా గీతాలకు నృత్యం చేయడం పలువురు విద్యార్థుల తల్లిదండ్రులను షాక్కు గురిచేసింది. పాఠశాల సాంస్కృతిక వేదికపై తమ పిల్లలు ఇలాంటి పాటలకు నృత్యం చేయడం చూసి వారు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో తప్పుడు సందేశాన్ని పంపుతాయంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో విద్యాసంస్థలలో విలువలు, నీతులు కూలిపోతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పాఠశాలల ప్రిన్సిపాల్ లు.?

విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. కార్యక్రమం ముందు ప్రదర్శనల జాబితాను సరిచూడకపోవడం, పాటల ఎంపికలో ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలకు మార్గదర్శకత్వం ఇవ్వాల్సిన బాధ్యత ప్రిన్సిపాల్ లదే అని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తు చేస్తున్నారు. ముఖ్యమైన రోజులలో ఉత్తమ పాటలకు స్థానం ఇవ్వకుండా సినిమా పాటలకు ప్రధాన్యం ఇవ్వడం బాధాకరం అంటూ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు.

### వివాదాస్పదంగా మారిన నృత్యాలు..

విద్యా సంస్థల్లో సాంస్కృతిక ప్రదర్శనల ధోరణిపై మళ్లీ చర్చ మొదలైంది. విద్యార్థులు దేశభక్తి, విద్యాస్ఫూర్తిని ప్రతిబింబించే గీతాలకు నృత్యం చేయాల్సిన అవసరం ఉన్నప్పుడు అసభ్య పాటలకు ప్రాధాన్యం ఇవ్వడం తల్లిదండ్రులను కలచివేస్తుంది. పాఠశాలల్లో విద్యా విలువలను నాటడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని నిపుణులు సైతం అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పండుగ సమయాలలో పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలలో విద్యార్థులకు ప్రేరణ ఇవ్వాల్సిన సందర్భాలు కావాలి కానీ వినోదానికి వేదిక కావద్దని విద్యావేత్తలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పాఠశాలల నిర్వహణలో ఉన్న లోపాలను బహిర్గతం చేస్తుందని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### పాఠశాల ప్రతిష్ఠకు మచ్చ..

ఒక సాంస్కృతిక కార్యక్రమం నిర్లక్ష్యంగా నిర్వహించడం వల్ల పాఠశాల ప్రతిష్ఠ దెబ్బతినడం బాధాకరమని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలు ఆదర్శప్రాయంగా ఉండాలన్న ఆశతో తమ పిల్లలను చేర్పిస్తుంటే ఇలాంటి ఘటనలు ఆ నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయన్నారు. పాఠశాలలు విద్యార్థుల్లో విలువలు, బాధ్యతా భావం నాటాలని వారు సూచించారు. ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ తమ బాధ్యతను గుర్తించకపోతే విద్యా వ్యవస్థ నాశనమవుతుందని హెచ్చరించారు. విద్యార్థుల్లో విద్యాస్ఫూర్తి నింపడం మాని అసభ్య గీతాల సందడిగా నిర్వహించడం తల్లిదండ్రుల్లో తీవ్ర నిరాశను రేపిందని తెలిపారు.

### సమాజానికి హెచ్చరికగా ఈ ఘటన..

పాఠశాలల్లో విద్యార్థులతో అసభ్య గీతాలకు నృత్యాలు చేయించడం సమాజానికి ఒక హెచ్చరికగా మారిందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. విద్యా సంస్థలు, విద్యార్థులలో సంస్కారం, సృజనాత్మకత, దేశభక్తి పెంపొందించాల్సిన కేంద్రాలు కావాలని సూచిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కేవలం వినోదం కాకుండా విలువల బోధనకు వేదిక కావాలని తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. పాఠశాలల ప్రిన్సిపాల్ ల నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు తప్పుడు దారిలో నడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకూడదని సమాజం కోరుకుంటోంది.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వ చర్యలు

**- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**

**- బొల్లారం గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండలం, బొల్లారం గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా గుడిసె దేవయ్య,వల్లెం లత, బుర్ర రజిత లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేసి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించి బాధితులను ఆదుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఆదిల్ పాషా, ఉప సర్పంచ్ షేక్ జావిద్,బొల్లారం మాజీ సర్పంచ్ ఇరువాల మల్లేశం,సుద్దాల కైలాసం, ఈసంపల్లి పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ విస్తృతస్థాయి సమీక్షా సమావేశం.




మంథని ( ప్రశ్న న్యూస్) మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సమావేశానికి దుద్దిల్ల శ్రీధర్ బాబు యువ నాయకులు శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ విస్తృత సాయి సమీక్షా సమావేశాన్ని మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చీమల సందీప్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ రోషిని జస్వాల్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ మిట్టపల్లి వెంకటేష్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ నో గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు బలోపేతం చేస్తూ గ్రామ కమిటీలు మండల కమిటీలు వేయాలని అదేవిధంగా రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే దిశగా యువజన కాంగ్రెస్ పని చేయాలని వారు తెలియజేశారు మీరు చేసే ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విత్ ఐవైసీ ఆప్ లో అప్లోడ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా యువజన కాంగ్రెస్ కృషి చేయాలని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో వారితోపాటు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండ కిషోర్ రెడ్డి మరియు మధుకర్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్ మంథని మండల అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ పట్టణ అధ్యక్షుడు పెంటరి రాజు కమాన్పూర్ మండల అధ్యక్షుడు రాజ్ కుమార్ మంథని ముత్తారం మండల అధ్యక్షుడు వినీత్ రామగిరి మండల అధ్యక్షుడు అవినాష్ మల్హర్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి కాటారం మండల అధ్యక్షుడు చిటూరి మహేష్ మహా ముత్తారం మండల అధ్యక్షుడు జాటోత్ వంశీ నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 33 కేవి వట్టెంల ఫీడర్ మరమ్మత్తులు

**- పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత**

**- బోయినిపల్లి సెస్ ఏఈ : ప్రశాంత్**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) నేడు సోమవారం 33 కేవి వట్టెంల ఫీడర్‌లో మరమ్మత్తుల పనులు చేపట్టనున్నందున మల్కాపూర్, కోరెం, స్థంభంపల్లి సబ్ స్టేషన్ల పరిధిలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు బోయినిపల్లి సెస్ ఏఈ ప్రశాంత్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు మల్కాపూర్, తడగొండ, అనంతపల్లి, నల్లగొండ, తిప్పాయపల్లి, కోరెం, బూరుగుపల్లి, దుండ్రపల్లి, స్థంభంపల్లి, గుండన్నపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు.అత్యవసర మరమ్మత్తుల దృష్ట్యా ఈ విద్యుత్ నిలిపివేతకు సెస్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

## చిట్కూల్‌లో చర్చి నిర్మాణ పనులకు శంకుస్థాపన



పటాన్‌చెరు(ప్రశ్న న్యూస్) పరమతసహనానికి ప్రతీక పటాన్చెరు నియోజకవర్గమని, కులమతాలకు అతీతంగా సుపరిపాలన చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో గల జీసస్ ప్రేయర్ హౌస్ చర్చి పునర్నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో సొంత నిధులతో దేవాలయాలు, చర్చీలు, మసీదులు నిర్మించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పరమత సహనాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. నూతన చర్చి నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు ఉపేందర్, నరేందర్ రెడ్డి, నాగభూషణం, వీరాస్వామి, శ్రీనివాస్, చర్చి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆనంద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు





కాప్రా(ప్రశ్న న్యూస్) కాప్రా హెచ్ బి కాలనీలోని ఆనంద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఆర్గనైజర్లు దేవేందర్ విక్రాంత్ విశాల్ సంక్రాంతి ముగ్గుల పోటీలు 2026 ఫస్ట్ ఫేస్ గ్రౌండ్ లో ఘనంగా నిర్వహించారు. మన సాంప్రదాయాలు భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో మగువల కలలను ప్రోత్సహించి బహుమతులు అందించి వారిని ఉత్సాహపరిచి మరిన్ని పోటీలకు ప్రోత్సహించే విధంగా తోడ్పడుతుందని ఆయన అన్నారు. మహిళలు ఎంతో చక్కగా ముందుకు వచ్చి మన సాంప్రదాయాలను దృష్టిలో పెట్టుకొని పోటాపోటీన అందమైన సాంప్రదాయ ముగ్గులను వారు ప్రదర్శించారని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు శశికళ, జర్నలిస్టు మమత, బిజెపి వైస్ ప్రెసిడెంట్ పద్మ పాల్గొన్నారు నిష్పక్షపాతంగా మహిళా మనుల ముగ్గులను పరిశీలించి సాంప్రదాయమైన ముగ్గులకు ప్రాధాన్యతనిస్తూ విజేతలను నిర్ణయించారు. మొదటి విజేతగా శృతి రెండవ విజేతగా భవాని మూడవ విజేతగా మహేశ్వరి ఈ ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ పూర్తి సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# శీతాకాలంలో యువ ఫౌండేషన్ సేవా స్ఫూర్తి

**- యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ**

**- యువత సామాజిక సేవల్లో భాగస్వామ్యం అభినందనీయం**

**- యువ ఫౌండేషన్ అధ్యక్షులు : గొడిశెల తిరుపతి గౌడ్**

**- తమ తమ ప్రాంతాల్లోని చలి బాధితులకు దుప్పట్లు పంపిణీ చేయాలి**

**- ఫౌండేషన్ వ్యవస్థాపకులు : గొడిశెల రాజశేఖర్ గౌడ్**





వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలో శీతాకాలం దృష్ట్యా చలి తీవ్రతకు తట్టుకోలేని నిరాశ్రయులు,యాచకులకు "యువ ఫౌండేషను ఆధ్వర్యంలో శనివారం రాత్రి దుప్పట్లు పంపిణీ చేశారు. భీమేశ్వర దేవాలయం పరిసర ప్రాంతాల్లో వీధుల్లో నివసిస్తున్న వారికి ఫౌండేషన్ అధ్యక్షులు గొడిశెల తిరుపతి గౌడ్ చేతుల మీదుగా దుప్పట్లు అందజేశారు.

**తిరుపతి గౌడ్ మాట్లాడుతూ** యువ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని, పోలీస్,ఆర్మీ ఉద్యోగాల కోసం శిక్షణ పొందుతున్న అభ్యర్థులు,ఉద్యోగాలలో ఉన్న యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం సమాజానికి ఆదర్శమని అన్నారు.

**ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ** చలి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో దుప్పట్లు లేని అభాగ్యులను గుర్తించి సహాయం చేయడం మానవత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశమున్నందున ప్రతి ఒక్కరూ తమ ప్రాంతాల్లో అవసరమున్న వారికి దుప్పట్లు దానం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డా. మధు మహేష్, యువ ఫౌండేషన్ సభ్యులు రాజు,అరవింద్, అభ్యర్థులు మనోజ్,వినయ్, రామ్ కుమార్, మోహన్, రాహుల్, హేమంత్, రాకేష్, ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్, చిన్నారులు సింధూజ, సిరి చందన, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన రగోత్తం రెడ్డి

**ఉపాధ్యాయునిగా పని చేస్తూ... తెలంగాణ ఉద్యమకారునిగా పోరాటం**

**ఆ తర్వాత పేద ప్రజల కొరకు న్యాయవాదిగా సేవలు**

**రాజకీయ పార్టీలకు అతీతంగా సమస్యల పై పోరాటం...**

**సామాన్య కుటుంబంలో పుట్టి...**

**అతి సామాన్యుడిగా జీవనాన్ని కొనసాగిస్తూ...**

**ఆయన జీవితం పేద ప్రజలకే అంకితం**



మంథని ( ప్రశ్న న్యూస్) చిన్నపాటి ప్రభుత్వ లేదా ప్రైవేట్ ఉద్యగం వస్తేనే ఆడంబరాలు ఆర్భాటాలు చేసే నేటి సమాజంలో ఆయన ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండే అపారమైన మేధావి, తెలంగాణ ఉద్యమకారుడు, ప్రస్తుత న్యాయవాద వృత్తిలో పని చేస్తున్న నిరాడంబరమైన గడుపుతూ.... అతి సామాన్యుడిగా జీవనాన్ని కొనసాగిస్తున్నాడు. ఆయనే ఎవరో కాదు... ఆయన జీవిత చరిత్ర ఎందంటే... నల్గొండ జిల్లా తుంగతుర్తి మండలం, గొట్టిపార్తి గ్రామంలో కేతి రెడ్డి పూలమ్మ,ధర్మారెడ్డి దంపతులకు రగోత్తం రెడ్డి 1952 లో జన్మించారు.ఉన్నత చదువులు ఖమ్మం జిల్లాలో డిగ్రీ వరకు చదువుకున్నాడు. ఆ తర్వాత ఎస్ఎఫ్ఐ లో జిల్లా బాధ్యునిగా కీలకంగా వ్యవహరించారు. ఉన్నత విద్య కొరకు ఉస్మానియా యూనివర్సిటీ లో ఏం.ఏ పూర్తి చేశారు. కాకతీయ యూనివర్సిటీ లో లా విద్యా ఎల్ ఎల్ బి, ఎల్ ఎల్ ఎం పూర్తి చేశారు.1978 లో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా మంథని నియోజకవర్గం కాటారము మండలం లోని దామెరకుంట ప్రభుత్వ హై స్కూల్ లో ఉపాధ్యనియుగా పని చేశారు. ఆ తర్వాత బేగంపేట, గుంజపడుగు హై స్కూల్ లో పని చేసి పదవి విరమణ పొందారు.ఉపాధ్యనియుగా పని చేస్తున్నప్పుడు మంథని నియోజకవర్గంలోని మలహర్ మండలం పెద్ద తుండ్ల గ్రామానికి చెందిన పోలీస్ పటేల్ వెంకట రామ్ రెడ్డి కూతురునీ రగోత్తం రెడ్డి వివాహం చేసుకున్నారు. దీంతో మంథనిలో స్థిర పడ్డారు.ఈ యనకు ఇద్దరు సంతానం.ఈ ఇద్దరు సరిత, శైలజ మంచి విద్యావంతలు.రగోత్తం రెడ్డి ఉద్యమ ప్రస్తానం 1969 మొదట తెలంగాణ ఉద్యమంలో నల్గొండ జిల్లాలో 45 రోజులు జైలు జీవితం గడిపారు ఇలా ఎన్నోసార్లు చైల్డ్ లో గడిపిన రగోతం రెడ్డి.1996 సం.లోఆకుల భూమయ్యతో ప్రారంభం అయ్యి 2001 సం. లో రగోత్తం రెడ్డి , కొండ్రా బాపు గౌడ్, బుచన్న గౌడ్, వెంకట్రామ్ రెడ్డి, రమణ కుమార్ రెడ్డి, న్యాయ వాదులు అందరిని కలుపుకుని ఉద్యమం వైపు నడిపించారు. న్యాయ వాదులు అందరితో జల దృశ్యంలో తెలంగాణ ఆవిర్భావ ఉద్యమంలో పాలు పంచుకున్నారు.2001 నుండి 2014 సం. లో టిఆర్ఎస్ కార్యక్రమం ఉద్యమంలో పాలు పంచుకున్నారు. న్యాయవాదుల అందరిని ప్రోత్సహించి మహదేవ్ పూర్ నుండి మంథని వరకు అన్ని గ్రామాలను కలుస్తూ పాద యాత్ర మంథని చేపట్టారు. చేసిన కార్యక్రమంలో వైఎస్ ఆర్ సి పి పార్టీ నుండి పుట్ట మధు మంథని అంబేద్కర్ విగ్రహం దగ్గర వీరికి ఘన స్వాగతం పలికారు. తెలంగాణ విద్యా వంతుల వేదిక మంథని నియోజకవర్గ అధ్యక్షులుగా టి జి ఎస్ కన్వీనర్ గా 2014 సం.లో టిఆర్ఎస్ గెలుపు కొరకు అహర్నిశలు కృషి 2014 సం. లో మంథని లో టిఆర్ఎస్ గెలుపుకు తన వంతుగా పాత్ర పోషించిన గొప్ప విద్యావంతుడు , తెలంగాణ ఉద్యమకారునిగా ఆయన పేరు ఉంటుంది.ఆ తర్వాత పేద ప్రజల కొరకు న్యాయవాదిగా సేవలను అందిస్తూ... రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పై పోరాటం చేస్తున్నారు.సామాన్య కుటుంబంలో పుట్టి... అతి సామాన్యుడిగా ప్రస్తుతం జీవనాన్ని కొనసాగిస్తూన్నాడు.ఆయన జీవితం ప్రజలకే అంకితమని కూడా పలు సందర్భాల్లో చెప్పారు.

# చదువుకున్న మహర్లు చట్టసభల్లో వెళ్ళాలి

**- అంబేద్కర్ ను మాత్రమే స్ఫూర్తిగా స్వీకరించండి**

**- బుద్ధుని ఆలోచనలను అనుసరించండి**

**- సామాజిక విలువలతో బ్రతకండి**

**- మహర్ ప్రజా ప్రతినిధుల సభలో సూరన్న**





కాగజ్ నగర్(ప్రశ్న న్యూస్) కాగజ్ నగర్ పట్టణంలో నిర్వహించిన మహర్ ప్రజాప్రతినిధుల సభలో సూరన్న మాట్లాడుతూ కలిసికట్టుగా ఉంటే రాజకీయ పదవులు అనుభవించవచ్చు. ప్రస్తుతం రాజకీయం అంటే దోపిడి దౌర్జన్యాలు అనే రీతిగా మనం చూస్తున్నాం ఇలాంటి తరుణంలో గెలిచిన మనం అభివృద్ధివైపు అడుగులువేసి రానున్న రోజుల్లో మన సామాజిక వర్గాన్ని ముందుకు తీసుకొని వెళ్తూ సమాజాన్ని మార్చే సాధనంగా ఉపయోగపడాలన్నారు.బోధించు, సమీకరించు, పోరాడు అని దశాబ్దాలుగా వింటున్నమాటే కానీ కేవలం బోధించడం దాని తర్వాత సమీకరించడం ఆ తర్వాత పోరాడడం మాత్రమే కాకుండా సాధించాలి అనే రీతిగా ప్రయత్నాలు చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మన సిద్ధాంతం మన ఆలోచనలు మన ప్రవర్తన మన విలువలు ఈ సమాజంలో ప్రతిబింబించాలి అప్పుడే మన కులాన్ని ఇతర కులాలు గౌరవించే అవకాశం ఉంటుందని అంబేద్కర్ స్ఫూర్తి, అంబేద్కర్ లక్ష్యాన్ని మనం అనుసరించి భావి తరాలకు ఆదర్శంగా ఉండేలా జీవన విధానం ఉండాలన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని వాడుకోవాలి,ప్రాథమిక హక్కుల్ని వాడుకొని మన స్వేచ్ఛను మనం వినియోగించాలి. మహర్లు ఎవరికి బానిసగా పనిచేయకుండా ఎవరికాళ్ళమీద వారు నిలబడాలి. పే బ్యాక్ టు సొసైటీ లో భాగంగా ఒకరిని ఒకరు ప్రోత్సహించి ముందుకు వెళ్ళాలి. ఎందుకు గెలిచాం.? గెలిచి ఏం చేస్తున్నాం.? దేనికోసం మనం ఉన్నాం.? మన సామాజిక వర్గాన్ని మనం ముందుకు తీసుకొని వెళ్తున్నమా లేదా.? అనే ప్రశ్నలు రోజుకు మూడు సార్లు వేసుకుంటే మనం ఏం చెయ్యాలో మనకు తెలుస్తుంది అని చెప్పుకొచ్చారు. గెలిచిన వార్డు మెంబర్లు, గెలిచిన సర్పంచులను "మీరే రాజులు మీరే ధీరులు మీరే శూరులు " మీరే వ్యవస్థ మార్పు కొరకు పనిచేయాలి మీ ఆలోచనలే పునాదులవ్వలి అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బహుముఖ మేధావులు రాజకీయ నాయకులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## నారీ నారీ ఓ గొప్ప
# యూనిక్ పాయింట్

“నారీ నారీ నడుమ మురారి’ చాలా క్లీన్ కామెడీ ఎంటర్‌టైనర్. పండుగకి నిజంగా పర్‌ఫెక్ట్ సినిమా. దర్శకుడు రామ్ అబ్బరాజు అద్భుతమైన యూనిక్ పాయింట్‌తో ఈ కథ రాసుకున్నారు. ఈ సినిమాలో నాది చాలా ప్రాధాన్యత గల పాత్ర. ఇందులో అంతా సిట్యువేషన్ కామెడీనే. స్వతహాగా నాకు కామెడీ చేయడం ఇష్టం. అది ఏ స్థాయిలో ఉంటుందో రేపు మీరు తెరపై చూస్తారు.’ అని కథనాయిక సంయుక్త మీనన్ అన్నారు. శర్వానంద్ కథనాయకుడిగా రూపొందిన ‘నారీ నారీ నడుమ మురారి’ సినిమాలోని ఇద్దరు కథనాయికల్లో ఒకరుగా నటించారు సంయుక్త మీనన్. రామ్ అబ్బరాజు దర్శకుడు. అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మాతలు. సంక్రాంతి కానుకగా ఈ నెల 14న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా శనివారం విలేకరులతో ముచ్చటించారు సంయుక్త మీనన్. ఈ సినిమాకు సైన్ చేసినప్పుడు ఎంత ఎక్సైట్‌మెంట్ ఉందో, పూర్తయిన తర్వాత కూడా అదే ఎక్సైట్‌మెంట్‌తో ఉన్నాననీ, ఈ సినిమాకు డబ్బింగ్ కూడా తానే చెప్పాననీ, సినిమా అద్భుతంగా వచ్చిందనీ సంయుక్త మీనన్ నమ్మకంగా చెప్పారు. ‘శర్వా మంచి టైమింగ్ ఉన్న హీరో. చాలా సపోర్టివ్ కూడా. ఆయనతో పనిచేయడం గొప్ప అనుభవం. ఇందులో నరేష్, సత్య పాత్రలు చాలా బావుంటాయి. మా దర్శకుడు రామ్ చాలా కూల్. ఇంత కాంపిటేషన్‌లో కూడా ఆయనలో ఒత్తిడి లేదు. సాక్షి వైద్యతో నా కాంబినేషన్ సీన్లు అందర్నీ ఆకట్టుకుంటాయి.’ అని చెప్పారు సంయుక్త.

# బాలీవుడ్ బాట పట్టాలని..

తనకు బాలీవుడ్ సినిమాలు చేయాలనే కోరిక బలంగా ఉన్నదని అంటున్నది టాలీవుడ్ యంగ్ బ్యూటీ కృతి శెట్టి. కెరీర్ మొదట్లోనే హిందీలో అవకాశాలు వచ్చినా.. అనివార్య కారణాల వల్ల వదులుకోవాల్సి వచ్చిందని చెబుతున్నది. ఇండస్ట్రీలోకి ‘ఉప్పెన’లా దూసుకొచ్చిన కృతి శెట్టి.. తొలిచిత్రంతోనే భారీ ఫ్యాన్‌బేస్‌ను సొంతం చేసుకున్నది. అయితే, ఆ విజయాన్ని మాత్రం పెద్దగా క్యాష్ చేసుకోలేక పోయింది. భారీ విజయంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టినా.. ఆశించిన స్థాయిలో అవకాశాలు దక్కించుకోలేక పోయింది. దాంతో, ప్రస్తుతం టాలీవుడ్‌కు దూరంగానే ఉంటూ.. తమిళ, మలయాళ పరిశ్రమలపై దృష్టి పెట్టింది. ప్రస్తుతం కృతి శెట్టి నటించిన మూడు సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ఈ క్రమంలో కృతి బాలీవుడ్‌పై కన్నేసిందని సోషల్ మీడియా కోడై కూస్తున్నది. హిందీలో ఓ పెద్ద ప్రాజెక్ట్ చేయబోతున్నదని సామాజిక మాధ్యమాల్లో పుకార్లు షికారు చేస్తున్నాయి. అయితే, ఈ వార్తలపై కృతి ఇటీవల స్పందించింది. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. బాలీవుడ్ ముచ్చట్లను పంచుకున్నది. “నా కెరీర్ మొదట్లోనే హిందీ సినిమాల్లో అవకాశాలు వచ్చాయి. కానీ, డేట్స్ కుదరకపోవడం, అక్కడి పని విధానం భిన్నంగా ఉండటంతో ఆ ప్రాజెక్టులను పక్కన పెట్టాను. పైగా.. నేను చేయబోయే తొలి హిందీ సినిమాపై నాకంటూ కొన్ని ఆశలు, అంచనాలు ఉండేవి. ఆ సమయంలో వచ్చిన అవకాశాలు.. వాటిని అందుకోలేక పోయాయి. త్వరలోనే హిందీలో మంచి అవకాశం వస్తుందన్న నమ్మకం ఉంది” అంటూ చెప్పుకొచ్చింది. ఇక ముంబయిలో పుట్టి పెరిగిన తనకు అక్కడి పరిశ్రమలో పని చేయాలన్న కోరిక మొదటి నుంచే ఉండేదట. ఎందుకంటే.. హిందీ తనకు మాతృభాష లాంటిదనీ, తెలుగు, తమిళం, మలయాళం వంటి భాషలు నేర్చుకోవాల్సి వచ్చినా.. సినిమా చర్చలన్నీ హిందీలోనే సాగేవనీ వెల్లడించింది. మొదటి సినిమాతోనే భారీ హిట్ అందుకున్న కృతి శెట్టి.. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు వంటి సినిమాలతో ఆకట్టుకున్నది. అయితే ఆ తరువాత వచ్చిన కస్టడీ, మనమే, ది వారియర్, మాచెర్ల నియోజకవర్గం చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర బోల్తాపడ్డాయి. దాంతో టాలీవుడ్‌కు బ్రేక్ ఇచ్చింది కృతి. ప్రస్తుతం కోలీవుడ్‌పై దృష్టిపెట్టి.. అట్నుంచి అటే బాలీవుడ్ బాట పట్టేందుకు సిద్ధమవుతున్నది.



# ఆ తప్పు చేయకండి!



వెటరన్ అయినా.. వేడితగ్గని బ్యూటీ మలైకా అరోరా! 52 ఏళ్ల వయసులోనూ అందంతోపాటు ఫిట్‌నెస్‌లోనూ ‘తగ్గేదేలే!’ అంటున్నది. సినిమాలకన్నా.. వ్యక్తిగత విషయాలపైనే ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. ప్రేమ, పెళ్లి, విడాకులు, డేటింగ్, ఇండిపెండెన్స్ లాంటి అంశాలపై ఏదో ఒక చర్చకు తెరలేపుతుంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆడపిల్లలు చిన్న వయసులోనే పెళ్లి చేసుకుని తప్పు చేయొద్దని సలహా ఇచ్చింది. తన జీవితంలోనూ ఎన్నో మధురానుభూతులు ఉన్నాయనీ, చిన్న వయసులోనే తన కొడుకు అర్హాన్ పుట్టడం, తన జీవితంలోనే అద్భుతమైన అనుభవమనీ చెప్పుకొచ్చింది. ఇక పెళ్లి–జీవితానికి సంబంధించి సలహా ఇస్తూ.. “పెళ్లికి ముందు మహిళలు జీవితం గురించి తెలుసుకోవాలి. ఆర్థికంగా, భావోద్వేగంగా స్వతంత్రంగా ఉండటం అలవాటు చేసుకోవాలి. ఆ తర్వాతే పెళ్లిపీటలెక్కాలి” అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చింది. పెళ్లి, రిలేషన్‌షిప్స్ బ్రేకప్స్‌పైనా స్పందించింది. “నా పెళ్లి, రిలేషన్‌షిప్స్ నిలవకపోయాయని.. ప్రేమ–పెళ్లి అనే కాన్సెప్ట్ మొత్తం తప్పని నేను అనుకోవడం లేదు. అవి నాకు సరిపోలేదేమో.. అంతే!” అంటూ వెల్లడించింది. అయినా తనకు ప్రేమపై నమ్మకం ఏమాత్రం తగ్గలేదంటూ ప్రేమపై తన అభిప్రాయాన్ని పంచుకున్నది. తన వైవాహిక, వ్యక్తిగత జీవితం గురించీ చెబుతూ.. “నేను పెళ్లిని నమ్ముతాను. నేనుకూడా పెళ్లిచేసుకున్నాను. ఆ తర్వాత విడిపోయాను. అక్కడే ఆగిపోకుండా ముందుకు సాగాను. రిలేషన్‌షిప్స్‌లోనూ ఉన్నాను. అవి బ్రేకప్ అయినప్పుడు కూడా నేను దృఢంగానే ఉన్నాను. ఎందుకంటే, నాకు ఇప్పటికీ నా జీవితం అంటే ఇష్టం. నాకు ‘ప్రేమ’ అంటే ఇష్టం. ప్రేమను పొందడం, ప్రేమను పంచడం కూడా ఇష్టమే!” అంటూ తన మనసులోని భావాలను బయటపెట్టింది. అయితే, తాను ఇప్పుడు పెళ్లి చేసుకోవాలని అనుకోవడం లేదనీ, ప్రస్తుతం చాలా సంతృప్తిగా ఉన్నాననీ చెప్పుకొచ్చింది. మలైకా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. బాలీవుడ్ స్టార్‌హీరో సల్మాన్‌ఖాన్ సోదరుడు అర్బాన్ ఖాన్‌ను 1998లో పెళ్లి చేసుకున్నది మలైకా. వీరికి ‘అర్హాన్ ఖాన్’ అనే కొడుకు ఉన్నాడు. ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో అర్బాన్‌తో విడాకులు తీసుకున్నది. ఆ తర్వాత తనకన్నా 12 ఏండ్లు చిన్నవాడైన బాలీవుడ్ హీరో అర్జున్ కపూర్‌తో కొన్ని రోజులు డేటింగ్ చేసింది. అతనితోనూ బ్రేకప్ కాగా.. ప్రస్తుతం హర్ష్ మెహతాతో డేట్ చేస్తున్నదని పుకార్లు షికారు చేస్తున్నాయి.

మరోవైపు చాలారోజుల పాటు ఇండస్ట్రీకి దూరంగా ఉన్న మలైకా.. ప్రస్తుతం అడపాదడపా స్క్రీన్‌పై కనిపిస్తూనే ఉన్నది. ఇటీవలే ఆయుష్మాన్ ఖురానా, రష్మిక మందన్న, నవాజుద్దీన్ సిద్దిఖీ, పరేష్ రావల్ నటించిన ‘థమ్మా’ చిత్రంలోనూ స్పెషల్ సాంగ్‌లో మెరిసింది.

# ఇదో అద్భుతమైన ఫన్ రైడ్



‘ఇది నా కెరీర్‌లో మెమరబుల్ మూవీ. అందరూ ప్రాణం పెట్టి పనిచేశారు. నేనైతే ఎంజాయ్ చేస్తూ పనిచేశాను. సాంకేతికంగా అన్ని విధాలా సినిమా బావుంటుంది. ఇందులో కథనాయికలిద్దరూ సినిమాకు ఎక్కడలేని అందాన్ని తెచ్చారు. కిశోర్ తిరుమల అద్భుతమైన దర్శకుడు. ఇప్పటివరకూ ఎమోషనల్ కథలు తీసిన కిశోర్ ఈ సినిమాతో కడుపుబ్బ నవ్విస్తాడు. ఇదో అద్భుతమైన ఫన్ రైడ్. చూసి ఎంజాయ్ చేయండి.’ అని అగ్ర కథనాయకుడు రవితేజ అన్నారు. ఆయన హీరోగా రూపొందిన రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ ‘భర్త మహాశయులకు విజ్ఞప్తి’.అషికా రంగనాథ్, డింపుల్ హయాతి కథనాయికలు. తిరుమల కిశోర్ దర్శకుడు. చెరుకూరి సుధాకర్ నిర్మాత. సంక్రాంతి కానుకగా ఈ నెల 13న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో రవితేజ మాట్లాడారు. దర్శకుడు తిరుమల కిశోర్ మాట్లాడుతూ ‘పనిచేసే కొద్దీ ఎంజాయ్ చేసిన సినిమా ఇది. ఆర్టిస్టుల మధ్య కెమిస్ట్రీనే ఈ సినిమాకు హైలైట్. పండక్కి అద్భుతమైన కామెడీ సినిమా చూస్తారు.’ అని చెప్పారు. ఈ సినిమాలో భాగం కావడం పట్ల కథనాయికలు అషికా రంగనాథ్, డింపుల్ హయాతి ఆనందం వెలిబుచ్చారు. ఇంకా చిత్రబృందంతోపాటు డైరెక్టర్స్ బాబీ, హరీశ్‌శంకర్, శివా నిర్వాణ, పవన్ బసంశెట్టి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోజూ కొనసాగిస్తేనే..



బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొణె ఇటీవలే తన 40వ పుట్టినరోజు జరుపుకొన్నది. ఆ వయసులోనూ ఆ అందం, ఫిట్‌నెస్ చూసి.. దీపిక నలభై పడిలో పడిందంటే నమ్మడం కష్టమే. తన పుట్టినరోజు సందర్భంగా ఫిట్‌నెస్ సీక్రెట్స్‌ను అభిమానులతో పంచుకుంది ఈ బాలీవుడ్ బ్యూటీ. అత్యంత క్రమశిక్షణతో కూడిన వ్యాయామం, ఆహారపు అలవాట్లే తనను ఇప్పటికీ వెండితెరపై మెరిసేలా చేస్తున్నాయని చెప్పుకొచ్చింది.“నేను ఎప్పటినుంచో సమతుల ఆహారాన్ని అనుసరిస్తున్నాను. ఇది నాకు కేవలం డైట్ మాత్రమే కాదు, నా జీవనశైలి కూడా ప్రధాన కారణం” అని పేర్కొన్నది. సెలెబ్రిటీలు అసలు ఏమీ తినరని కేవలం సలాడ్ల మీదనే బతుకుతారనే అపోహపై ఆమె స్పందిస్తూ “నేను చాలా బాగా తింటాను” అంటూ తనకిష్టమైన స్వీట్లు, ఇతర పదార్థాల ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసింది. మితంగా తినడంతోపాటు జీవితంలోని చిన్న చిన్న సంతోషాలను ఆస్వాదించడం తన ఫిట్‌నెస్ ఫార్ములా అంటున్నది దీపిక.“కేవలం జిమ్‌కు వెళ్లి వర్కవుట్లు చేసినంత మాత్రాన ఫిట్‌నెస్ రాదు. మానసిక ఆరోగ్యం కూడా చాలా అవసరం. మానసిక ఒత్తిడిని జయించడానికి యోగాసనాలు సాధన చేస్తాను” అని వెల్లడించింది. విపరీత కరణి అనే యోగాసనాన్ని అభిమానులతో షేర్ చేసుకుంది దీపిక. సెల్ఫ్‌కేర్ ఏదో ఓ సందర్భంలో తీసుకుంటే సరిపోదని, దాన్ని అనునిత్యం కొనసాగించాలంటూ చెప్పుకొచ్చింది.

# నవీన్ పోలిశెట్టికి ‘అనగనగా ఒక రాజు’ అగ్ని పరీక్ష ..
## సినిమా సినిమాకి అంత గ్యాప్ ఎందుకు అంటే..!



తెలుగు సినిమా రంగంలో తనదైన స్టైల్‌తో దూసుకెళ్తున్న యువ నటుడు నవీన్ పోలిశెట్టి, “తక్కువ సినిమాలు ఎక్కువ ప్రభావం” అనే విధానంతో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకున్నాడు. ఒక్కో సినిమా మధ్య ఎక్కువ విరామం తీసుకున్నా, వచ్చిన ప్రతీసారి ప్రేక్షకులను కొత్తదనంతో పలకరించడం అతని బలంగా మారింది. ‘ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ’తో వినూత్నమైన క్రైమ్––కామెడీని పరిచయం చేసిన నవీన్, ‘జాతిరత్నాలు’తో మాస్ ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. ఆపై ‘మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి’తో క్లాస్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుని తన పరిధిని మరింత విస్తరించాడు.ఇప్పుడు సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదలకు సిద్ధమైన ‘అనగనగా ఒక రాజు’పై అంచనాలు పెరిగిపోతున్నాయి. కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో, మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో గోదావరి ప్రాంతానికి చెందిన యువకుడిగా నవీన్ కనిపించనున్నాడు. ట్రైలర్‌లో కనిపించిన స్థానిక యాస, సహజమైన హాస్యం, టైమింగ్ ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడంతో సినిమాపై ఆసక్తి మరింత పెరిగింది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఇటీవల ఇచ్చిన ఇంటర్వ్యూలో నవీన్ తన కెరీర్ దృష్టికోణాన్ని స్పష్టంగా వివరించాడు.

సినిమాల మధ్య గ్యాప్‌లపై వస్తున్న ప్రశ్నలకు సమాధానంగా, ప్రేక్షకుడు థియేటర్‌లో పెట్టే ప్రతి రూపాయి విలువైనదేనని, అందుకే కథల ఎంపికలో చాలా జాగ్రత్తగా ఉంటానని చెప్పాడు. ముంబయిలో అవకాశాల కోసం తిరిగిన రోజుల్లో సినిమా చూడటానికీ డబ్బులు లేక ఇబ్బంది పడ్డ అనుభవాలు తనలో ఇప్పటికీ ఉన్నాయని, అప్పటి బాధే తనను ఇంకా బాధ్యతాయుతంగా ఆలోచించేలా చేస్తుందని తెలిపాడు. తన మొదటి రోజుల గురించి మాట్లాడుతూ, నటనను కెరీర్‌గా ఎంచుకున్నప్పుడు ఇంట్లో అభిప్రాయ భేదాలు వచ్చాయని, ముఖ్యంగా నాన్నతో జరిగిన చర్చలు కష్టంగా అనిపించాయని గుర్తు చేసుకున్నాడు. అవకాశాలు దొరకని సమయంలో ఆ ఒత్తిడి ఎక్కువైందని, కానీ ఆ దశలో అమ్మ తనకు అండగా నిలిచిందని భావోద్వేగంగా చెప్పాడు. “ఆమెనే నా ఎనర్జీ” అంటూ తల్లికి కృతజ్ఞతలు తెలిపాడు. సినిమాల విషయానికి వస్తే, ఎస్.ఎస్. రాజమౌళి, రాజ్‌కుమార్ హిరానీ, జోయా అక్తర్ లాంటి దర్శకులతో పనిచేయాలన్న కోరిక ఉందని చెప్పిన నవీన్, తనకు ప్రేరణనిచ్చే వ్యక్తులుగా ఎంఎస్ ధోనీ, లియోనెల్ మెస్సీలను ప్రస్తావించాడు. ఒత్తిడిని ప్రశాంతంగా ఎదుర్కొనే వారి తత్వమే తనకు ఇష్టమని అన్నాడు.

# లక్కీ వైన్స్ అక్రమ నిర్మాణం పట్టించుకోని అధికారులు

**- చర్యలు తీసుకోవాలని కోరుతున్న స్థానికులు**








**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మున్సిపల్ అధికారుల అవినీతి రోజురోజుకు తీవ్రమవుతోంది ఎక్కడ చూసినా అవినీతి అక్రమాలే వాళ్లకు ఆదర్శంగా నిలుస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా భారీ షెడ్ నిర్మించిన జిహెచ్ఎంసి అధికారులు కూల్చివేయకుండా కాలక్షేపం చేయడం వెనుక అర్థం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతూ స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు పలువురు స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో నూతనంగా ఏర్పాటైన లక్కీ వైన్స్ వెనకాల అనధికారికంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన భారీ భారీ షెడ్డు నిర్మాణంలో మద్యం ప్రియులు మద్యం సేవించి బహిరంగంగా మూత్ర విసర్జన చేయడంతో పలువురు స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. షెడ్ల నిర్మాణంతో ప్రమాదాలు జరుగుతాయని జిహెచ్ఎంసి షెడ్ల నిర్మాణాన్ని పూర్తిగా రద్దు చేసింది అయితే టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాలకు ఆశపడి అక్రమ షెడ్ల నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు ఒక్కొక్క షెడ్డు నిర్మాణం వెనక లక్షల్లో లంచాలు తీసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్, ఉన్నత అధికారులు వెంటనే స్పందించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న లక్కీ వైన్స్ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని పలు స్థానికులు కోరుతున్నారు.

## అనుమతి లేకుండా మట్టి తరలింపు

**- ఐదు ట్రాక్టర్లు పట్టివేత**

**- బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ : రమాకాంత్**



బోయినపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం, తడగొండ గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను బోయినిపల్లి ఎస్ఐ రమాకాంత్ ఆదివారం పట్టుకున్నారు. సమాచారం అందగానే సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకున్న పోలీసులు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని బోయినిపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఆ ట్రాక్టర్లను తహసీల్దార్ కార్యాలయానికి అప్పగించనున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మట్టి తరలింపులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## పారిశుద్ధ్య ప్రక్షాళన దిశగా సర్పంచ్ పెంచాల సౌమ్య- మహేష్ చర్యలు

**- డ్రైనేజీల శుభ్రతతో ఆరోగ్య గ్రామానికి శ్రీకారం**

**- గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం అవసరం**

**- గ్రామ సర్పంచ్ : పెంచాల సౌమ్య - మహేష్**





బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య – మహేష్ దంపతులు గ్రామాభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగంగా ఆదివారం బస్టాండ్ ప్రాంతంలోని చర్చి ఏరియా, 1వ వార్డు పరిధిలో చెత్త, మట్టితో కూరుకుపోయి మురికినీరు నిలిచిపోయిన డ్రైనేజీలను సర్పంచ్ ప్రత్యేక చొరవతో శుభ్రం చేయించారు. డ్రైనేజీల్లో పేరుకుపోయిన మలినాలను తొలగించి నీరు సవ్యంగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెంచాల సౌమ్య మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పారిశుధ్య నిర్వహణలో గ్రామస్తుల సహకారం అవసరమని తెలిపారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆమె పేర్కొన్నారు.

## వివేకానందుడి స్ఫూర్తితో యువతకు దిక్సూచి

**- 45 ప్రభుత్వ ఉద్యోగాల వెలుగులు వెలిగించిన "యువ ఫౌండేషను**

**- ఖాకీ డ్యూటీలోనూ సామాజిక బాధ్యత**

**- ఉచిత శిక్షణతో నిరుద్యోగుల జీవితాల్లో ఆశల దీపం వెలిగిస్తున్న గొడిశెల రాజశేఖర్**



వేములవాడ (ప్రశ్న న్యూస్) "లేవండి మేల్కొనండి లక్ష్యం చేరే వరకు విశ్రమించకండి" స్వామి వివేకానందుడి ఈ పిలుపు కొందరికి పుస్తకాల్లో మిగిలిపోతుంది. కానీ ఒకరు మాత్రం దానిని తన జీవిత మంత్రంగా మార్చుకుని వందలాది యువతకు దారి చూపుతున్నారు. ఆయనే – గొడిశెల రాజశేఖర్, వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్, అదే సమయంలో వేలాది నిరుద్యోగులకు ఆశల చిరునామా.స్వప్రయత్నంతో పోలీస్ ఉద్యోగం సాధించిన రాజశేఖర్ ఆ అనుభవాన్ని తన వరకు మాత్రమే పరిమితం చేయలేదు. తనలాంటి గ్రామీణ యువతకు దారి చూపాలన్న సంకల్పంతో 'యువ ఫౌండేషన్ణ అనే ఉద్యమాన్ని ప్రారంభించి, నేడు 45 మంది యువతను ప్రభుత్వ ఉద్యోగాల్లో నిలబెట్టిన సేవకుడిగా నిలిచారు.

**- వ్యవసాయ కుటుంబం నుంచి ఖాకీ యూనిఫాం వరకూ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం, అనంతపల్లి గ్రామానికి చెందిన సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన గొడిశెల రాజశేఖర్‌కు చిన్నతనం నుంచే కష్టాలే తోడయ్యాయి. పొలాల్లో తల్లిదండ్రులకు సాయం చేస్తూనే చదువుకున్నారు. పేదరికం, వనరుల కొరతా కానీ ఆశ మాత్రం తగ్గలేదు.

2008లో హైదరాబాద్ వెళ్లి పోలీస్ శిక్షణకు సిద్ధమయ్యారు. డబ్బుల్లేక, వసతుల్లేక, తిండి కోసం కూడా ఇబ్బంది పడుతూ చదివారు. చివరికి 2009లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు.




ఆ రోజుల్లో తాను పడిన కష్టాలను గుర్తుచేసుకుంటూ ఆయన ఒకే నిర్ణయం తీసుకున్నారు –"నా లాంటి యువకులు ఇకపై ఈ బాధలు పడకూడదు"

**- అదే సంకల్పరా అదే 'యువ ఫౌండేషన్ణ**

2018లో రాజశేఖర్ 'యువ ఫౌండేషన్ణను స్థాపించారు. తన పోలీస్ విధులతో పాటు ఈ బాధ్యత నిర్వహించడం కష్టంగా మారడంతో సంస్థ నిర్వహణను అన్నయ్య గుడిశెల తిరుపతికి అప్పగించారు.ఈ ఫౌండేషన్‌లో కానిస్టేబుల్,ఆర్మీ, ఎస్ఎస్‌సీ జీడీ,నేవీ ఇతర రక్షణ దళాల కోసం ఉచిత శిక్షణ, ఫిజికల్ ట్రైనింగ్, రాత పరీక్షల కోచింగ్ అందిస్తున్నారు.ఫీజులు లేవూ రాజకీయ సిఫారసులు లేవు కేవలం ప్రతిభ, క్రమశిక్షణ, కృషే ఆధారం.

**- 45 మందొ 45 కుటుంబాల జీవితాలు మారాయి**

యువ ఫౌండేషన్ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు – 35 మంది పోలీస్ కానిస్టేబుళ్లు,
4 మంది ఇండియన్ ఆర్మీ,
5 మంది ఎస్ఎస్‌సీ జీడీ,
1 నేవీ ఉద్యోగం
మొత్తం 45 మంది ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు.
ప్రత్యేకంగా 2024లోనే 25 మంది కానిస్టేబుళ్లుగా ఎంపిక కావడరొ యువ ఫౌండేషన్ నిబద్ధతకు నిదర్శనం.
ఇవాళ వారు కేవలం ఉద్యోగులు కాదూ
తమ కుటుంబాల ఆర్థిక స్థితిని మార్చిన ఆశాకిరణాలు.



**- రాజశేఖర్ జీవితంలో మరచిపోలేని బాధాకర ఘటన**

తన సొంత అన్నయ్య రక్తం దొరకక ప్రాణాలు కోల్పోవడం. ఆ వేదనే ఆయనలో అగ్ని రగిలించింది. దాంతో 'యువ బ్లడ్ డోనర్ణ అనే భారీ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేశారు. ఈ రోజు వరకు దాదాపు 3,000 మందికి రక్తం అందించి ప్రాణాలు కాపాడారు. వేములవాడ నుంచే కాకుండా కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల వరకు యువత ఈ ఉద్యమంలో భాగస్వాములయ్యారు.

**- ఖాకీ డ్యూటీలోనూౌ సేవే లక్ష్యం**

పోలీస్ విధులతో పాటు
రాజశేఖర్ – కరోనా సమయంలో 50 రోజులు అన్నదానం నిర్వహణ, నిరాశ్రయులకు దుప్పట్లు, పర్యావరణ పరిరక్షణలో హరితహారం, స్వచ్ఛత కార్యక్రమాలు, మున్సిపల్, పోలీస్ శాఖలతో కలిసి వాలంటీరింగ్ ఇలా యువతను సమాజ సేవ వైపు మళ్లిస్తున్నారు.

**- అవార్డులు కాదూ ఆత్మసంతృప్తే లక్ష్యం**

రాజశేఖర్ ఎప్పుడూ ప్రచారం కోరలేదు. అవార్డుల కోసం తిరగలేదు."ఎవరైనా ఒక యువకుడి జీవితం మారితే చాలు" అన్నదే ఆయన తృప్తి.

**- జాతీయ యువజన దినోత్సవం వేళా**

స్వామి వివేకానందుడి ఆశయాలను తన జీవితంలో ప్రతిబింబిస్తున్న గొడిశెల రాజశేఖర్ –నేడు వేలాది యువతకు ఒక గురువు, ఒక మార్గదర్శి, ఒక ఆశాకిరణం.గ్రామీణ యువతకు ఆయన జీవితం చెబుతున్న సందేశం ఒక్కటే – "పరిస్థితులు ఎంత కఠినమైనా సంకల్పం ఉంటే శిఖరాలు దూరం కావు."వేములవాడ నుంచి దేశసేవ వరకు యువతను తీసుకెళు_న్న ఈ 'యువ కిరణం' తెలంగాణ యువతకు చిరకాలం వెలుగులు పంచుతూనే ఉండాలి.

## వైభవంగా మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు.. పోతురాజుల విన్యాసాల మధ్య బోనాల ఊరేగింపు..!



మొయినాబాద్: మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు రెవెన్యూలోని శ్రీ చిలుకూరు భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వేద పండితులు మంత్రోచ్ఛరణలతో కన్నులపండువగా జరిపారు. భక్తులు పెద్ద ఎత్తున బోనాలను స్వామివారికి సమర్పించారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాల మధ్య అంగరంగ వైభవంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు.బ్రహ్మోత్సవాలను పునస్కరించుకొని ఆలయం ముందు భాగంలో అగ్నిగుండాలను ఏర్పాటు చేశారు. శివసత్తులు, పోతురాజులు భక్తిపారవశ్యంతో ఈ అగ్ని గుండాలను తొక్కారు. గత మూడు రోజులుగా సంబురంగా సాగుతున్న ఈ బ్రహ్మోత్సవాల్లో రాజకీయ ప్రముఖులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కే.ఎస్ రత్నం, భీమ్ భరత్ తదితరులు స్వామివారిని ఆశీస్సులు తీసుకున్నారు. కల్యాణ మహోత్సవంలో ఆలయ చైర్మన్ సంగేరి మల్లేష్, సభ్యులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా చేవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్ ఆధ్వర్యంలో మొయినాబాద్ ఇన్‌స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## బంధు మిత్రుల సమక్షంలో ఘనంగా సాయి సృజన్ జన్మదిన వేడుకలు

**-సాయి సృజన్ బర్త్డే వేడుకల్లో హర్షాతిరేకాలు**



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గజ్జెల శ్రీనివాస్, అమృత దంపతుల కజమారుడు గజ్జెల సాయి సృజన్ జన్మదిన వేడుకలను ఆదివారం బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయించి, సాయి సృజన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వేడుకలకు హాజరైన అతిథులు మాట్లాడుతూ సాయి సృజన్ చిన్న వయసులోనే క్రమశిక్షణ, స్నేహపూర్వక స్వభావంతో అందరి ఆదరణ పొందుతున్నాడని కొనియాడారు. చదువుతో పాటు మంచి విలువలను అలవరుచుకుంటూ భవిష్యత్తులో కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు సాయి సృజన్



జీవితంలో మరెన్నో జరగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీస్సులందించారు.

## చైనా మాంజా విక్రయిస్తే చర్యలు తప్పవు

**- రాయపోల్ ఎస్ మానస**



రాయపోల్ : నిషేధిత చైనా మాంజాను ఎవరైనా విక్రయిస్తే చర్యలు తప్పవని రాయపోల్ ఎస్ఐ కుంచం మానస అన్నారు. ఆదివారం ఎస్ఐ మానస మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలు దృష్టిలో ఉంచుకుని, జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో వ్యాపారులు, ప్రజలు సహకరించాలని సూచించారు. చైనా మాంజా వల్ల వాహన దారులు , పాదచారులు, పక్షులు, ప్రజలు గాయపడటమే కాకుండా ప్రాణ నష్టం కూడా జరుగుతుంది. అందువల్ల ప్రజలు , వ్యాపారులు సహకరించాలన్నారు. లేకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. పండుగలకు ఊరెళ్లేవారు, జాతర్లకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలు పాటించాలని.. ఇండ్లలో ఖరీదైన వస్తువులను ఉంచుకోవద్దని సూచించారు. సంక్రాంతి పండుగ సంబరాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ మానస పేర్కొన్నారు.

# జోనల్ సిపి కృష్ణమోహన్ అవినీతికి నిదర్శనమా.?

- లంచాలు తీసుకున్నారా.? చర్యలు మరిచారు
- గతంలో ఇక్కడే అక్రమ షెడ్ లో భారీ అగ్ని ప్రమాదం, తిరిగి అక్కడే భారీ షెడ్ నిర్మాణం
- ప్రజల ప్రాణాలు పోతే కానీ స్పందించని జిహెచ్ఎంసి అధికారులు
- అవినీతితోనే గతంలో భారీ అగ్ని ప్రమాదం, అయిన అక్రమ షెడ్ కు సహకరించిన ఎసిపి కృష్ణమోహన్
- నోటీసులు ఇచ్చి కూల్చకపోవడం వెనక లంచాలే కారణమా.?



"జిహెచ్ఎంసి పరిధిలో టౌన్ ప్లానింగ్ జోనల్ సిపి, ఏసీపీ, సెక్షన్ ఆఫీసర్ల అవినీతికి అంతం లేకుండా పోయింది లక్షల్లో జీతాలు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ భారీగా లంచాలు తీసుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. వీళ్లు డ్యూటీ చేస్తుంది కేవలం లంచాలు తీసుకోవడానికి అన్నట్లుగా మారింది పరిస్థితి. వీళ్ళని కట్టడి చేయడంలో జోనల్ కమిషనర్లు, సీసీపీ, జిహెచ్ఎంసి కమిషనర్ పూర్తిగా విఫలం చెందారు. కాప్రా సర్కిల్ పరిధిలో ఏసీపీగా బాధ్యతలు నిర్వహించిన కృష్ణమోహన్ కు ప్రస్తుతం జోనల్ సిపిగా ప్రమోషన్ ఇచ్చారు. ఆయన గతంలో విధులు నిర్వహించిన పలు సర్కిలలో అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అయిన ఆయనకు జోనల్ కమిషనర్ గా ప్రమోషన్ ఇచ్చారు అంటే ప్రభుత్వ శాఖలలో అవినీతి అక్రమాలు చేసిన వాళ్లకే ప్రమోషన్లు, అందలం ఎక్కించడం చేస్తారా.? అవినీతికి రెడ్ కార్పెట్ వేస్తుందా.? ప్రభుత్వం పాలకులకే తెలియాలి"


ప్రజాప్రశ్న
కాప్రా సర్కిల్లో
ఆగని అక్రమ షెడ్ల నిర్మాణం


ప్రజాప్రశ్న
అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా.?




ప్రజాప్రశ్న
ఉప్పల్ జోన్ కాప్రా సర్కిల్లో
అక్రమ నిర్మాణాల జోరు


ప్రజాప్రశ్న
లంచాలు తిన్నారా.? అక్రమ షెడ్‌పై చర్యలు మరిచారు


కాప్రా సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలకు చైన్ మెన్ శ్రీధర్ సహకారమా.?

**కాప్రా (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ పరిధిలో భారీగా అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఫిర్యాదులు వచ్చిన పత్రికలో కథనాలు వచ్చిన టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. అక్రమ నిర్మాణాలు షెడ్లు, చూస్తుంటే అవినీతికి నిలువెత్తు నిదర్శనంగా మారాయన్న ఆరోపణలు ఉన్నాయి.కాప్రా సర్కిల్ పరిధిలోని రాధిక థియేటర్ రహదారిపై భారీ అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. స్థానికుల ఫిర్యాదుతోపాటు "ప్రజా ప్రశ్న" దినపత్రికతో సహా పలు పత్రికల్లో వరుసగా కథనాలు వెలువడుతున్నప్పటికీ, కాప్రా సర్కిల్ ఏసిపి కృష్ణమోహన్, సెక్షన్ ఆఫీసర్ తుల్జా సింగ్ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.రహదారి పై ప్రజా రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగించే విధంగా నిర్మిస్తున్న ఈ భారీ షెడ్‌కు సంబంధించి అనుమతులు లేవని గతంలో ఇదే స్థలంలో అక్రమ షెడ్ ఉండడంతో అందులో భారీ అగ్ని ప్రమాదం జరిగిందని అయిన ఏసీపి, సెక్షన్ ఆఫీసర్ అవినీతికి చేతులు చాపి తిరిగి అదే స్థలంలో భారీ షెడ్ నిర్మాణం పూర్తిగా సహకరించారని స్థానికులు పేర్కొన్నారు. అయినప్పటికీ పగలు, రాత్రి తేడా లేకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు మౌనం వహించడం వెనుక అవినీతి లావాదేవీలే కారణమా.? అనే ప్రశ్నలు ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి.ప్రజా ప్రశ్న దినపత్రికలో డిసెంబర్ 10వ తేదీ నుంచి వరుస కథనాలు ప్రచురితమవుతున్నా, కాప్రా సర్కిల్ ఏసిపి కృష్ణమోహన్ స్పందించకపోవడం ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన విజిలెన్స్ అధికారులు కళ్ళు మూసుకుని ఉండడం అనుమానాస్పదంగా మారింది. ప్రజా భద్రతకు ముప్పుగా మారుతున్న ఈ అక్రమ షెడ్ నిర్మాణంపై చర్యలు తీసుకోకపోవడం అధికారుల బాధ్యతారాహిత్యానికి పరాకాష్టగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ అక్రమ షెడ్ కారణంగా రహదారిపై ట్రాఫిక్ సమస్యలు పెరిగిపోయాయి. ప్రమాదాల ముప్పు పొంచి ఉందని, గతంలో భారీ అగ్ని ప్రమాదం జరిగిందని, వాహనదారులు, పాదచారులు ఆందోళన చెందుతున్నారు. అయిన సరే మున్సిపల్ శాఖ అధికార యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది.ఇప్పటికైనా జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, ఉన్నతాధికారులు, జీహెచ్ఎంసీ కమిషనర్ స్పందించి అక్రమ షెడ్ నిర్మాణాన్ని తక్షణమే కూల్చివేయాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ చెడుకు సహకరించిన ఏసిపి, సెక్షన్ ఆఫీసర్లపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే, ఈ అక్రమ నిర్మాణాలు అధికారుల అండతోనే జరుగుతున్నాయనే అభిప్రాయం మరింత బలపడుతుందని హెచ్చరిస్తున్నారు.

### ఊపు అందుకోనున్న జేపీసీ
## జర్నలిస్టుల జాతర పనులు
**అధికార పర్యటన విజయవంతంగా పూర్తి చేసుకొని భారత్ చేరుకున్న జాతీయ బిసి నాయకుడు కోటేశ్వర్ రావు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ జర్నలిస్టు సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ, జేఏసీ కన్వీనర్, అఖిల భారత ఓ.బి.సి.సంఘం జాతీయ చైర్మన్, ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు కే.కోటేశ్వర్ రావు శనివారం ఇండోనేషియా పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. ఆదివారం నుంచి "జర్నలిస్టుల జాతర" పనుల్లో ఆయన పాల్గొననున్నారు.

### భారత్‌పై దాడులకు వేలమంది
## బాంబర్లు సిద్ధం
**- కలకలం రేపుతున్న మసూద్ అజహార్ ఆడియో**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** నిషేధిత ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజహర్‌దిగా చెబుతున్న ఓ కొత్త ఆడియో రికార్డింగ్ ఆదివారం ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమైంది. భారత్‌పై దాడులకు వేలాది మంది ఆత్మాహుతి దళ సభ్యులు సిద్ధంగా ఉన్నారంటూ అందులో చేసిన హెచ్చరికలు సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ ఆడియో క్లిప్ వైరల్ కావడంతో నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆడియో క్లిప్‌లో, వెయ్యి మందికి పైగా ఆత్మాహుతి బాంబర్లు ఏ క్షణంలోనైనా భారత్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగేందుకు సిద్ధంగా ఉన్నారని అజహర్ చెప్పినట్టుగా ఉంది. "వీళ్లు ఒకరు, ఇద్దరు, వంద కాదు.. వెయ్యి మంది కూడా కాదు. అసలు సంఖ్య చెబితే ప్రపంచ మీడియాలో రేపు పెను సంచలనం అవుతుంది" అని అందులో హెచ్చరించాడు. తమ యోధులు ప్రాపంచిక సుఖాల కోసం కాకుండా 'షహాదత్ల (అమరత్వం) కోసం సిద్ధంగా ఉన్నారని కూడా ఆ వాయిస్ పేర్కొంది.అయితే, ఈ ఆడియో రికార్డింగ్ ఎప్పటిది, దీని ప్రామాణికత ఎంతవరకు నిజమనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. దీనిని స్వతంత్రంగా ధృవీకరించాల్సి ఉంది. ఐక్యరాజ్యసమితి ద్వారా అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించబడిన మసూద్ అజహర్, పాకిస్థాన్ గడ్డపై నుంచి భారత్‌పై విషం చిమ్ముతూ అనేక ఉగ్రదాడులకు కుట్ర పన్నిన విషయం తెలిసిందే. 2001 పార్లమెంట్ దాడి, 2008 ముంబై దాడులతో సహా పలు భారీ ఉగ్రవాద ఘటనలకు ఇతడే ప్రధాన సూత్రధారి. 'ఆపరేషన్ సిందూర్లలో భారత బలగాల చేతిలో భారీగా నష్టపోయిన తన సంస్థకు మళ్లీ ఊపు తేవడానికే అజహర్ ఈ బెదిరింపులకు దిగి ఉంటాడని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది కేవలం ప్రచారం కోసం చేస్తున్న ఓ ఉత్తుత్తి బెదిరింపుగానే వారు అభివర్ణిస్తున్నారు.

### సోమనాథుడికి ప్రధాని మోదీ
## ప్రత్యేక పూజలు
**- ఘనంగా 'శౌర్య యాత్ర'**



**సోమనాథ్ (ప్రశ్న న్యూస్)** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లోని ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని సందర్శించారు. 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ వేడుకల్లో భాగంగా ఆయన ఆలయానికి విచ్చేసి, సోమనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రధాని స్వయంగా అభిషేకం, హారతి ఇచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు, పరిపాలన అధికారులతో ముచ్చటించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన 'శౌర్య యాత్ర'లో ప్రధాని పాల్గొన్నారు. సోమనాథ్ ఆలయ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ఎందరో వీరుల గౌరవార్థం ఈ యాత్రను నిర్వహిస్తారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన వీక్షించారు. యాత్ర సాగుతున్న దారి పొడవునా ప్రజలు బారులు తీరి 'మోదీ-మోదీ' నినాదాలతో, పూలు చల్లుతూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. శివుడికి ప్రతీకగా భావించే డమరుకం శబ్దాలు మిన్నంటగా, ప్రధాని మోదీ కూడా ఉత్సాహంగా డమరుకాన్ని చేతుల్లోకి తీసుకుని వాయించారు. ఆలయ పునర్నిర్మాణం జరిగి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. సోమనాథ్ పర్యటన అనంతరం ప్రధాని రాజ్‌కోట్, గాంధీనగర్‌లలో పర్యటించనున్నారు. రాజ్‌కోట్‌లో ట్రేడ్ షో, వైబ్రెంట్ గుజరాత్ ప్రాంతీయ సదస్సును ప్రారంభించనున్నారు. గాంధీనగర్‌లో అహ్మదాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ ఫేజ్-2 మార్గాన్ని ఆయన ప్రారంభిస్తారు.

# సిజ్ చేసిన డోంట్ కేర్

- సెలవు దినాలలో యధావిధిగా పనులు - టౌన్ ప్లానింగ్ అధికారులతో అంతర్గత ఒప్పందమా.?
- లంచాలకు మున్సిపల్ చట్టాలను అమ్ముకుంటున్న సిబ్బంది, అధికారులు
- రహదారిపైనే అక్రమ నిర్మాణాల జోరు ఇక కాలనీ బస్తీలలో పరిస్థితి ఎంత దారుణమో
- సాక్షాత్ డిప్యూటీ మేయర్ డివిజన్లో ఇంత అవినీతి అక్రమాలా.?
- అధికారులు లంచాలు తీసుకొని మౌనంగా ఉండిపోవడమే డ్యూటీ నా.?
- లంచాలు తీసుకోలేదు అనుకుంటే కూల్చివేతలు, కఠిన చర్యలు ఎక్కడ.?






**తార్నాక (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ సెలవులు అడ్డం పెట్టుకొని లాలాపేట రహదారిపై సీజ్ చేసిన అక్రమ భవనంలో జోరుగా కొనసాగుతున్న నిర్మాణ పనులును చూసి స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణదారుడు బరితెగించి ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కి లాలాపేట ప్రధాన రహదారిపై అధికారులు సీజ్ చేసిన అక్రమ నిర్మాణ భవనంలో ప్రభుత్వ సెలవు దినములనే అడ్డంగా పెట్టుకుని నిర్మాణ పనులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. చట్టానికి, నిబంధనలకు ఏమాత్రం భయపడని అక్రమ నిర్మాణదారులు, టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ లోపాన్ని పూర్తిగా ఉపయోగించుకుంటున్నారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమమని నిర్ధారించి సీజ్ చేసి ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన వాటిని తొలగించి నిర్మాణ పనులు చేయడం చూస్తుంటే మున్సిపల్ చట్టాలు కాగితాలకే పరిమితమయ్యాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సెలవు దినాల్లో అధికారులు కార్యాలయాలకు రారు అనే నమ్మకంతో ఎక్కువమంది లేబర్ ను ఏర్పాటు చేసి అతి త్వరగా పనులు జరిపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులకు, ఇబ్బందికి స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా స్పందన లేకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు."సీజ్ చేసిన భవనంలో పనులు జరగడం అంటే అధికారుల అనుమతి లేకుండా సాధ్యమేనా.?" అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇది కేవలం నిర్లక్ష్యమా.? లేక లోపాయికారీ ఒప్పందాల ఫలితమా.? అన్న అనుమానాలు బలపడుతున్నాయి .ప్రభుత్వ ఆదేశాలు, న్యాయస్థాన సూచనలు ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని స్థానికులు అంటున్నారు. ఒకవైపు సాధారణ ప్రజలపై నిబంధనలు కఠినంగా అమలు చేస్తూ, మరోవైపు అక్రమ నిర్మాణాలపై మౌనం వహించడం ప్రజాస్వామ్య వ్యవస్థకే సిగ్గుచేటని అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇప్పటికైనా జోనల్ కమిషనర్ రవి కిరణ్, ఉన్నతాధికారులు స్పందించి, సీజ్ చేసిన భవనంలో కొనసాగుతున్న పనులను వెంటనే నిలిపివేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లాలాపేట ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే అక్రమ నిర్మాణాల నియంత్రణ అన్నది మాటలకే పరిమితమవుతుందన్న ఆందోళన



వ్యక్తమవుతోంది. మరి దీనిపై టౌన్ ప్లానింగ్ ఏసీపి, డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588